CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 43 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | సోమవారం 20 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :43 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | MON 20 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## దీపం జ్యోతిః పరంబ్రహ్మా.. దీపం సర్వతమోపహమ్..

### దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు



- అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి... సీఎం చంద్రబాబు ఆకాంక్ష
- రాష్ట్రం ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆశాభావం
- నరకాసుర వధకు ప్రతీకగా పండుగ ప్రాశస్త్యాన్ని గుర్తు చేసిన సీఎం

పెన్ పవర్ డెస్క్:దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి

వివరాలు 2లో..



## సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం పత్రికకు సెలవు. మంగళవారం పునః ప్రారంభం.

## విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు

# కొత్త వ్యూహం...

- నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- కేవలం ఒప్పందాలకే కాకుండా, విధానాల రూపకల్పనపై చర్చించాలని సీఎం ఆదేశం
- దావోస్ తరహాలో మేధోమథనానికి వేదికగా సదస్సు నిర్వహణ
- గూగుల్ రాకతో విశాఖ 'హ్యాపెనింగ్ సిటీ'గా మారిందని వ్యాఖ్య
- ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- సదస్సులో ఏపీ వనరులు, అవకాశాలపై ప్రత్యేక ప్రజంటేషన్



పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్తృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు జరగాలని స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు**

రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు

వివరాలు 2లో..



## ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉంది

- ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే ఏపీకి గూగుల్: అసలు విషయం చెప్పిన మంత్రి నారా లోకేశ్
- ఆస్ట్రేలియాలో నారా లోకేశ్ పర్యటన
- సిడ్నీలో తెలుగు డయాస్పొరాతో సమావేశం
- ప్రధాని జోక్యంతో గూగుల్ కోసం చట్ట సవరణ
- పవన్‌తో కలిసి 15 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించడమే లక్ష్యం అంటూ వ్యాఖ్యలు
- గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడు, కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన

వివరాలు 2లో..

## నన్ను జైలుకు పంపాలన్నదే చంద్రబాబు లక్ష్యం

- నకిలీ మద్యం కేసులో ఏ విచారణకైనా సిద్ధమన్న జోగి రమేశ్
- లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమని ప్రభుత్వానికి సవాల్
- తనను జైలుకు పంపడమే లక్ష్యంగా ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపణ
- ఇదంతా చంద్రబాబు ఆడుతున్న దృష్టి మళ్లించే రాజకీయమంటూ విమర్శ
- నిందితుడు జనార్దన్ కస్టడీ వీడియో బయటకు ఎలా వచ్చిందని సూటి ప్రశ్న
- జయచంద్రారెడ్డికి మద్యం వ్యాపారం ఉందని తెలిసి టికెట్ ఎలా ఇచ్చారని నిలదీత

వివరాలు 2లో..




### తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...

## వారితో మాత్రం జాగ్రత్త!



- 'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారంటూ పవన్ కీలక వ్యాఖ్యలు
- ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ
- అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- మహిళలు సత్యభామ స్ఫూర్తిని అందుకోవాలని సూచన
- పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర

వివరాలు 2లో..

## ఆ సబ్‌మెరైన్ చేరి ఉంటే 25,000 మంది చనిపోయేవారు.. ట్రంప్ సంచలన ప్రకటన



- అమెరికా తీరం వైపు వస్తున్న మాదకద్రవ్యాల సెమీ-సబ్‌మెర్సిబుల్‌పై యూఎస్ సైన్యం దాడి
- దాడిలో ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లు మృతి, ప్రాణాలతో బయటపడిన మరో ఇద్దరి అరెస్ట్
- నౌకలో ప్రాణాంతక ఫెంటానిల్‌తో పాటు భారీగా ఇతర మత్తుపదార్థాలు ఉన్నట్లు వెల్లడి
- డ్రగ్స్ కార్టెల్స్‌ను 'టెర్రరిస్టులు'గా అభివర్ణించిన ట్రంప్

వివరాలు 2లో..

### ఆస్ట్రేలియా కంపెనీలకు లోకేశ్ ఆహ్వానం..

## ఏపీలో పెట్టుబడులే లక్ష్యం!

- సిడ్నీలో ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- ఏపీని తమ స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో చేర్చాలని ఫోరమ్‌కు విజ్ఞప్తి
- రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆస్ట్రేలియా కంపెనీలకు పిలుపు
- కృష్ణపట్నం, విశాఖ, అనంతపురం క్లస్టర్లలో పెట్టుబడులకు ఆహ్వానం
- నవంబర్‌లో జరిగే విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి
- ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తున్నామని తెలిపిన ఫోరం డైరెక్టర్



వివరాలు 2లో..

## యుద్ధం ఆపేయాలంటే డొనెట్స్క్ ప్రాంతాన్ని అప్పగించాలి

- డొనెట్స్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాలన్న పుతిన్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో శాంతి చర్చల్లో వెల్లడి
- జపొరిజియా, ఖేర్సన్ ప్రాంతాలను తిరిగిచ్చేస్తామన్న రష్యా అధ్యక్షుడు



పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేయాలంటే డొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వివరించినట్లు తెలుస్తోంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. శాంతి చర్చల్లో భాగంగా ఇరు దేశాధినేతలతో ట్రంప్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ కు ట్రంప్ ఇటీవల ఫోన్ చేయగా.. డొనెట్స్క్ తమకు అప్పగించాలని పుతిన్ డిమాండ్

వివరాలు 2లో..

## 25 నుంచి కవిత 'జాగృతి జనం బాట'.. శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలకు

- కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న తెలంగాణ జాగృతి
- నాలుగు నెలల పాటు కొనసాగనున్న కార్యక్రమం
- భర్తతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కవిత
- కార్యక్రమం విజయవంతం కావాలని స్వామివారికి పూజలు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత త్వరలో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. 'జాగృతి జనం బాట' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ



వివరాలు 2లో..

## దీపావళి వేళ పారిశ్రామిక రంగానికి తియ్యని కబురు చెప్పిన సీఎం చంద్రబాబు



- పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం దీపావళి కానుక
- పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాల కింద తొలి విడత నిధులు
- రూ. 1,500 కోట్లు విడుదల చేస్తున్నట్టు సీఎం ప్రకటన
- ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ పరిశ్రమలకు అండగా ఉంటామని స్పష్టీకరణ
- పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలోపేతం చేస్తామన్న చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:దీపావళి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక రంగా నికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. పరిశ్రమలకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలకు సంబంధించి తొలి విడతగా రూ. 1,500 కోట్లను విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ పండుగ చీకటిపై వెలుగు సాధించే విజయానికి ప్రతీక అని, ఈ స్ఫూర్తితోనే పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్థికంగా

వివరాలు 2లో..




## సామాన్యుల వెతలు: ఆ తప్పులే జరుగుతున్నాయా ..!

వైసీపీ పాలనలో జరిగిన తప్పులు సరిచేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అప్పటి తప్పులు ఇప్పుడు జరగకుండా చూస్తున్నామని వ్యాఖ్యానిస్తోంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు పదే పదే చెబుతున్నా రు. అంతేకాదు.. గత తప్పులు పునరావృతం కాకుండా కూడా చూస్తున్నామని అంటున్నారు. కానీ, ఏమాట కు ఆమాట చెప్పాల్సి వస్తే.. గత తప్పులే ఇప్పుడు కూడా జరుగుతున్నాయన్నది సామాన్యులు చెబుతు న్న మాట. ప్రజల నుంచి అనేక విషయాల్లో ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న సర్కారుకు ఈ వ్యవహారం బోధపడాల్సిన అవసరం ఉంది.

**ప్రధానంగా మూడు విషయాల్లో ప్రజలు ముఖ్యంగా సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

**1) పోలీసులు అందుబాటలో ఉండకపోవడం:** సాధారణంగానే పోలీసులు సామాన్యులకు అందుబాటులో ఉండరు. ఇది గత ప్రభుత్వంలోనూ తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇక, ఇప్పుడు సిట్‌ల పేరుతో ప్రతి విషయంలోనూ ప్రత్యక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పోలీసులకు సమయం చిక్కడం లేదు. దీంతో స్టేషన్లకు వెళ్లిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది

**2) సామాన్యులకు ప్రభుత్వ బాసట:** గతంలో వలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రజలకు ఏ చిన్న అవసరం ఏర్పడినా.. వారు తమ సమస్యలను వలంటీర్లకు చెప్పుకొనేవారు. ఫలితంగా ప్రజలకు ప్రభుత్వం తమతో నే ఉందన్న బావన ఉంది. కానీ.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎమ్మెల్యేల కార్యాలయాలకు వెళ్తున్నా.. వారికి ఊరట లభించడం లేదు. పనులు కావడమూ లేదు. ఈ పరిస్థితిపై మానిటరింగ్ చేసేవారు కూడా కరువ య్యారు. దీంతో సామాన్యులు తమ సమస్యలు చెప్పుకొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**3) ప్రతి పనికీ..:** ఔను! ఇది వాస్తవం. టీడీపీ సానుభూతిపరులు కూడా చేస్తున్న వ్యాఖ్య. ప్రతి పనికీ చేతు లు తడపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఏ చిన్న పనికి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినా.. ఏ చిన్న వ్యా పారం ప్రారంభించినా.. చేతులు తడపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నది టీడీపీ నాయకులే చెబుతున్నారు. ఈ పరిస్థితిని సీఎం చంద్రబాబు సమీక్షించాలి. పరిస్థితిని చక్కదిద్దాలి. లేకపోతే.. మార్పు మాట ఏమో కానీ.. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి మాత్రం ఉండదని అంటున్నారు పరిశీలకులు. ఆ దిశగా సర్కారు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం...

- మొదటి పేజీ తరువాయి

చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# నన్ను జైలుకు పంపాలన్నదే చంద్రబాబు లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో తనపై వస్తున్న ఆరోపణలపై వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కేసులో తన పేరును ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో తాను ఎలాంటి విచారణకైనా సిద్ధమని, అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకు కూడా వస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. తనను అన్యాయంగా జైలుకు పంపాలనే ఏకైక లక్ష్యంతోనే ఈ కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. మీడియాతో మాట్లాడిన జోగి రమేశ్, ప్రభుత్వంపై పలు సూటి ప్రశ్నలు సంధించారు. "నకిలీ మద్యం కేసులో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. నేను ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నాను. మీరు చెప్పిన చోటికి లై డిటెక్టర్ పరీక్షకు కూడా వస్తాను. కానీ, ఈ కేసులో మీరు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు చాలా ఉన్నాయి" అని అన్నారు. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌ను ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి పిలిపించి, అతనితో బలవంతంగా తన పేరు చెప్పించిందని ఆరోపించారు. అసలు పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడి వీడియో బయటకు ఎలా లీక్ అయిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జనార్దన్, జయచంద్రారెడ్డి స్నేహితులని స్వయంగా చంద్రబాబే గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న వ్యక్తికి టీడీపీ టికెట్ ఎలా ఇచ్చిందని జోగి రమేశ్ నిలదీశారు. "తంబళ్లపల్లె నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి మద్యం వ్యాపారం ఉందని మీకు తెలియదా? తెలిసీ అతనికి టికెట్ ఎలా ఇచ్చారు? దీని వెనుక ఎలాంటి సూట్‌కేస్ ఒప్పందాలు జరిగాయి?" అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో నిజాయతీ ఉంటే చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మంచి నీటి కుళాయిల కంటే బెల్టు షాపులే ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ మద్యం పాలసీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని విమర్శించారు. ఈ కేసులో తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తాను ఎక్కడైనా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని

జోగి రమేశ్ స్పష్టం చేశారు. "నేను తిరుమల వెంకన్న లేదా బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేస్తాను. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటికి వచ్చి అయినా ప్రమాణం చేయడానికి సిద్ధం. నాపై బురద జల్లాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని దుర్మార్గమైన రాజకీయాలు చేయడం మానుకోవాలి" అని హితవు పలికారు. తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించలేకపోతే చంద్రబాబు, లోకేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆ సబ్‌మెరైన్ చేరి ఉంటే 25,000 మంది చనిపోయేవారు.. ట్రంప్ సంచలన ప్రకటన

కరేబియన్ సముద్రంలో కలకలం రేగింది. అమెరికా తీరం వైపు భారీగా మాదకద్రవ్యాలతో వస్తున్న ఓ సెమీ-సబ్‌మెర్సిబుల్ నౌకను అమెరికా సైన్యం బాంబులతో పేల్చివేసింది. అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కీలక మార్గంగా ఉన్న ఈ ప్రాంతంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు స్మగ్లర్లు అక్కడికక్కడే మరణించారు. ఈ దాడి ద్వారా సుమారు 25,000 మంది అమెరికన్ల ప్రాణాలను కాపాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.

**ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ప్రకటన**

ఈ ఘటనపై తన అధికారిక సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ట్రంప్ స్పందించారు. "అమెరికాలోకి ప్రాణాంతకమైన ఫెంటానిల్, ఇతర మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్న భారీ సబ్‌మెరైన్‌ను మన సైన్యం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ నాకు ఎంతో గర్వకారణం. ఒకవేళ ఈ నౌక మన తీరానికి చేరి ఉంటే దాదాపు 25,000 మంది అమాయక అమెరికన్లు ప్రాణాలు కోల్పోయేవారు. ఈ దాడిలో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు" అని ఆయన పేర్కొన్నారు.

**వీడియో విడుదల చేసిన పెంటగాన్**

ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ఎక్స్‌లో విడుదల చేసింది. ఆ వీడియోలో, సముద్ర జలాల్లో వేగంగా ప్రయాణిస్తున్న సెమీ-సబ్‌మెర్సిబుల్‌పై అమెరికా హెలికాప్టర్ల నుంచి బాంబులు వర్షంలా కురవడం, అనంతరం అది పేలిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. గురువారం జరిగిన ఈ ఆపరేషన్ తర్వాత, నౌక శకలాల నుంచి ప్రాణాలతో బయటపడిన ఇద్దరిని యూఎస్ దళాలు రక్షించి, తమ యుద్ధనౌకకు తరలించాయి. పట్టుబడిన వారిలో ఒకరు ఈక్వెడార్, మరొకరు కొలంబియా దేశస్థులని అధికారులు ధ్రువీకరించారు. వారిని విచారణ నిమిత్తం స్వదేశాలకు పంపిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.

**కార్టెల్స్‌పై యుద్ధమే..**

గత ఏడాది సెప్టెంబర్ నుంచి కరేబియన్ ప్రాంతంలో అమెరికా ఇలాంటి ఆపరేషన్లు చేపట్టడం ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఈ దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 29 మంది డ్రగ్ స్మగ్లర్లు మరణించారు.

మెక్సికన్ డ్రగ్స్ కార్టెల్స్‌పై తమది కేవలం నిఘా మాత్రమే కాదని, ఇదొక "సాయుధ పోరాటం" అని ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. 9/11 ఉగ్రదాడుల అనంతరం టెర్రరిజంపై యుద్ధం కోసం రూపొందించిన చట్టపరమైన అధికారాలనే ఇప్పుడు ఈ డ్రగ్స్ కార్టెల్స్‌పై ప్రయోగిస్తుండటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. "సముద్ర, భూ మార్గాల ద్వారా మా దేశంలోకి విషాన్ని పంపాలని చూసే మాదకద్రవ్యాల టెర్రరిస్టులను అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు" అని ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు.

## ఆస్ట్రేలియా కంపెనీలకు లోకేశ్ ఆహ్వానం.. ఏపీలో పెట్టుబడులే లక్ష్యం!

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున ఆస్ట్రేలియా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సిడ్నీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కేతో కీలక సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు.

ఈ భేటీలో కీలక పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతున్న ఆంధ్రప్రదేశ్‌ను తమ స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో చేర్చాలని లోకేశ్ ఫోరమ్‌ను కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా కలిసి నిర్వహించనున్న 'ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్' సమావేశానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఇంధనం, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ వంటి కీలక రంగాల్లో ఉన్న అవకాశాలను ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ సీఈవోలకు వివరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని కోరారు.

ఇదే క్రమంలో నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్%-%2025కు ఫోరం నాయకత్వ బృందంతో సహా హాజరు కావాల్సిందిగా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీకి భాగస్వామ్యం కల్పించాలని, ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలను ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. లోకేశ్ విజ్ఞప్తిపై స్పందించిన మెక్ కే ఫోరం కార్యకలాపాలను వివరించారు. ఇరు దేశాల ప్రధానుల చొరవతో 2012లో ఈ ఫోరం ప్రారంభమైందని, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడమే దీని లక్ష్యమని ఆమె తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. సుమారు 48.4 బిలియన్ డాలర్ల వాణిజ్య భాగస్వామ్యానికి తమ ఫోరం మద్దతు ఇస్తోందని, విధానపరమైన సహకారం కోసం సీఐఐతో కలిసి పనిచేస్తున్నామని ఆమె వివరించారు.

## ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉంది

- మొదటి పేజీ తరువాయి

వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు. ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలను పంచుకున్నారు.

**కేంద్ర సహకారంతోనే రాష్ట్ర ప్రగతి**

కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ కేంద్రం ఇలాగే సహకరించిందని, ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లికి తీసుకురాగలిగామని అన్నారు. తనకు గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

**పవన్‌తో కలిసి 15 ఏళ్ల ప్రయాణం**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు ఎంతో స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. పొత్తుల్లో చిన్న చిన్న సమస్యలు సహజమే అయినా, రాబోయే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని పవన్ పదేపదే చెబుతున్నారని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో పీపీఏలు, ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోయాయని, ఆ చేదు అనుభవం పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలపడమే తమ ఏకైక అజెండా అని, తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రవాసాంధ్రులే మన బ్రాండ్ అంబాసిడర్లు**

విదేశాల్లో స్థిరపడిన తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రవాసాంధ్రుల పెట్టుబడులకు మద్దతుగా ఏపీఎన్ఆర్టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానిని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్న తెలుగువారికి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఏపీఎన్ఆర్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారు. అనంతరం ప్రవాసాంధ్రులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలోని భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకీ రామన్, ఏపీఎన్ఆర్టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు... వారితో మాత్రం జాగ్రత్త!

- మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## యుద్ధం ఆపేయాలంటే డొనెట్స్క్ ప్రాంతాన్ని అప్పగించాలి

- మొదటి పేజీ తరువాయి

చేశారని సమాచారం. ఉక్రెయిన్ కు చెందిన జపరోజియా, ఖేర్సన్ ప్రాంతాలను రష్యా బలగాలు ఇప్పటికే ఆక్రమించుకున్నాయి. ఈ భూభాగాలను తిరిగిచ్చేస్తామని పుతిన్ ఆఫర్ చేసినట్లు వైట్ హౌస్ వర్గాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనంపై ఇంతవరకు అటు క్రెమ్లిన్ కానీ ఇటు వైట్‌హౌస్ కానీ స్పందించలేదు.

## దీపావళి వేళ పారిశ్రామిక రంగానికి తియ్యని కబురు చెప్పిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, పారిశ్రామిక రంగానికి అండగా నిలబడాలన్న తమ నిబద్ధతలో వెనకడుగు వేసేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని బలోపేతం చేసి, రాష్ట్రాన్ని వ్యాపారానికి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "ఆశావహ దృక్పథమే పురోభివృద్ధికి చోదకశక్తి. ఈ నమ్మకంతోనే ఉజ్వల భవిష్యత్తు వైపు రాష్ట్రాన్ని నడిపించే మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉంటాం" అని పేర్కొన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. తాజా నిర్ణయంతో పారిశ్రామిక వర్గాల్లో నూతనోత్సాహం నెలకొంది.

## దీపం జ్యోతిః పరంబ్రహ్మ.. దీపం సర్వతమోపహమ్..

### దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త కాంతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, లోకకంటకుడైన నరకాసురుడిని శ్రీకృష్ణుడు, సత్యభామ సంహరించిన రోజుగా దీపావళికి ఎంతో ప్రాశస్త్యం ఉందని గుర్తుచేశారు. అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి, జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే పవిత్రమైన రోజు ఇదని ఆయన అభివర్ణించారు. "దీపం జ్యోతిః పరంబ్రహ్మ... దీపం సర్వతమోపహమ్ దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే" అంటూ దీపం యొక్క ప్రాముఖ్యతను శ్లోకం ద్వారా ఉదహరించారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సంతోషం, సౌభాగ్యాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 25 నుంచి కవిత 'జాగృతి జనం బాట'.. శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలకు

- మొదటి పేజీ తరువాయి

ఆమె తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

ఈ నెల 25వ తేదీ నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ కార్యక్రమం సుమారు నాలుగు నెలల పాటు కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలోనే, కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తన భర్త అనిల్‌తో కలిసి తిరుమల చేరుకున్న కవిత, వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయం వద్దకు చేరుకున్న కవిత దంపతులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ దీపావళి సంబరాలు





**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 19**
నిరంతరం పని ఒత్తిడి తో సతమతం అవుతున్న జర్నలిస్టులకు దీపావళి సందర్భంగా ఆనందాన్ని పంచుకోవడానికి వేదిక అయిందని పలువురు జర్నలిస్టులు వ్యాఖ్యానిస్తున్నారు .కార్యక్రమానికి ముఖ్యతిథిలుగా గాజువాక స్టేషన్ హౌస్ ఆఫీసర్ పార్థ సారథి , న్యూ పోర్ట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.కామేశ్వరావు , పాల్గొన్నారు.
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గాజువాక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది దీపావళి సంబరాలు ఆదివారం సాయంత్రం 5 గంటలకు దయాల్ నగర్ సాయిబాబా గుడి ప్రక్కన ఉన్న తిప్పల చిన్న అప్పారావు కళ్యాణ మండపంలో నిర్వహించారు .ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు , జర్నలిస్టులు పాల్గొన్నారు. యూనియన్ నాయకులు వర్మ ఆధ్వర్యంలో
జిల్లా అధ్యక్షుడు కే. రాము ,
గాజువాక అధ్యక్షుడు కే. పరశురాం
గాజువాక ప్రధాన కార్యదర్శి బి. లీల ప్రసాద్ లు ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ నిరంతరం వార్తల సేకరణలో అలుపెరుగని పోరాటం చేస్తున్న జర్నలిస్టులకు దీపావళి పురస్కరించుకొని పండగ ఆహ్లాదకర వాతావరణము సృష్టించడానికి ఇటువంటి వేదికలు ఇటువంటి సంబరాల్లో దోహదపడతాయి అన్నారు . సమస్యలను చర్చించుకునేందుకు పరిష్కరించుకునేందుకు వేదిక కూడా అవుతుందని అన్నారు. వార్తలు వాస్తవానికి ప్రతిబింబించేలా ఉండాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే పత్రిక రంగం సమస్యలపై వార్తలను ప్రచురించాలని సమస్యలను పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. న్యూ పోస్ట్ సీఐ కామేశ్వరరావు మాట్లాడుతూ పెన్ పవర్ ప్రస్తావన తీసుకురావడం కొసమెరుపు అయింది రోజు ప్రతిరోజు నిత్యం ఉదయాన్నే పెన్ పవర్ తమ స్టేషన్ వస్తుందని నిత్యం వార్తలు దాన్ని చూస్తూ వార్తా విశ్లేషణలో గమనిస్తున్నామని వార్తల్లో విశ్లేషణలు బాగుంటుందని, వార్త ప్రచురణ బాగుంటుందని , పేపర్లో నిరంతరం సమస్యలపై వార్తలను ప్రచురిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నారని వార్తలు కూడా బుల్లెట్ వేగంతోటే దూసుకు వెళ్తున్నాయని, పెన్ పవర్ విలోకర్లను ,యాజమాన్యాన్ని పొగడ్తలతో ముంచేస్తారు. కార్యక్రమంలో చివరగా ముఖ్య అతిథులకు యూనియన్ నాయకులకు ఘన సన్మానం కార్యవర్గ సభ్యులు నిర్వహించారు. అతిధుల చేతుల మీదుగా విలేకరులకు దీపావళి సంబరాలను పురస్కరించుకొని స్వీట్ బాక్సును దీపావళి టపాసులను బాక్సులను పంపిణీ చేశారు.



# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మత్స్యగెడ్డలో గిరిజనులకు బోట్లు పంపిణీ చేయాలి

- గిరిజన సంఘం
- నిండుకుండలా మారిన సుజనకోట మత్స్యగెడ్డ.
- ఆదివాసి గిరిజన ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు.



**ముంచంగిపుట్టు,పెన్ పవర్, అక్టోబరు 19.**మండలంలో గల సుజనకోట మత్స్యగెడ్డ పరిధిలో కుమ్మరిపుట్టు వాగు దాటుటకు గిరిజనులకు ప్రభుత్వం బోట్లు పంపిణీ చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపధ్యాక్షులు కొర్ర త్రినాథ్, మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ.. సుజన కోట గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరిపుట్టు, సుజనపేట, బీటా, వనుగుపుట్టు, తోటపుట్టు, సంకిడిగొంది, నర్సుపుట్టు, మదులపుత్తు, తలభుతోట, గొడ్డిపుట్టు గ్రామాలతో పాటు ఏనుగు రాయి పంచాయతీ పరిధిలోని గాదెల బురుగు, అల్దముల, గిద్దుల పుట్టు , నడుమూరు గ్రామాల ఆదివాసి గిరిజన ప్రజలు మండల కేంద్రంలో చేరేందుకు నాటు పడవల సహాయంతో కుమ్మరిపుట్టు వాగు వద్ద తరచు ప్రయాణిస్తూ ఉంటారని తెలిపారు. గెడ్డ ఉద్రిక్తమై బోట్ల ప్రమాదం జరిగితే ప్రభుత్వ అధికారుల బాధ్యతే అన్నారు. ప్రయాణానికి సౌకర్యార్థమైన బోట్లను ప్రభుత్వం పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్, ఉమ్మడి జిల్లా చైర్పర్సన్, ఎమ్మెల్యే ఎంపీలు సందర్శించి ప్రజాప్రయోజనాల కొరకు కుమ్మరిపుట్టు గ్రామంలోని వాగు వద్ద వంతెన నిర్మాణానికి ప్రతిపాదన పెట్టి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి వాటిని విడమరిచారని గుర్తు చేశారు. నిండుకుండలా ఉన్న గెడ్డ వద్ద నాటు పడవలతో ప్రయాణం చేయాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని చేయవలసిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆదివాసి గిరిజన ప్రజల రాకపోకలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన నాటు పడవలు రంధ్రాలుపడి శిథిలావస్థకు చేరిందన్నారు. ప్రజల శ్రేయస్సుని పునరాలోచన చేసి మెరుగైన ఇంజన్లతో కూడిన పడవలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేటకు వెళ్లిన గిరిజన మత్యకారులు ప్రమాదవసత్తు మృతి చెందితే 10 లక్షల ఎక్స్ గ్రేసియా ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. సుజనకోట గ్రామపంచాయతీ పర్యటన కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సన్నాదం పై ప్రభుత్వ అధికారులు చూపిస్తున్న చొరవ ఆదివాసి గిరిజన జీవితాలపై చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కుమ్మరపుట్టు వాగు వద్ద వంతెన నిర్మాణానికి మండల అభివృద్ధి శాఖ అధికారి స్పందించి ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్లను, జిల్లా స్థాయి ఇంజనీరింగ్ అధికారులకు నివేదికలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు సొలగం గాసిరం దొర, పాంగి బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి టపాకాయలు అమ్మకాల్లో జాగ్రత్త పాటించండి.



**నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోండి.**
**ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా**



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 19 :**
చింతపల్లి మండల కేంద్రంలో దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయానికి సంబంధించి నాలుగు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా అన్నారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, తహసిల్దార్ ఆనందరావు, వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఎస్సై వెంకటేశ్వరరావు లతోపాటు దీపావళికి సంబంధించిన మందు గుండు సామగ్రి విక్రయించే వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందు గుండు సామగ్రి విక్రయాల సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు ఆయన వివరించారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఎలమంచిలి ఎమ్మెల్యే



**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 19 :**ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని శుక్రవారం ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలతో స్వామివారి దివ్యదర్శనాన్ని పొందారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యేకి దేవస్థానం పర్యవేక్షణాధికారి బి.సత్య శ్రీనివాస్ అధికారికంగా ఆలయ ప్రవేశద్వారంలో స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఎమ్మెల్యేని ఆలయ లోపలికి ఆహ్వానించి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం, ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అభిషేకాలను చేపట్టి, పూజా కార్యక్రమాలను వైభవంగా పూర్తి చేశారు. దర్శనం అనంతరం, ఆలయ పండితులు ఎమ్మెల్యే గారికి వేదాశీర్వచనాన్ని అందించగా, ఆలయ అధికారులు శ్రీవరాహ నరసింహస్వామి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవస్థాన అధికారులు, విశ్వాసస్తులు, భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు రాష్ట్రానికి, ప్రజలకు శాంతి, సమృద్ధి ప్రసాదించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ గారు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

## దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో విశాఖ వెస్ట్‌లో కోటి సంతకాల కార్యక్రమం





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 19 :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "కోటి సంతకాలు" ఉద్యమం ఒక విశేష ప్రజాస్వామ్య ఆందోళనగా మారుతోంది. ఇందులో భాగంగా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విశాఖపట్నం వెస్ట్ నియోజకవర్గంలో ఈ ఉద్యమానికి శుభారంభం ఇవ్వడం జరిగింది. జీవీఎంసీ 89వ వార్డు గణపతినగర్‌లో, నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మళ్ల విజయ ప్రసాద్
సూచనలతో, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజలకు ప్రత్యేకంగా తయారుచేసిన పాంప్లెట్లను పంపిణీ చేస్తూ, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారి సంతకాలు సేకరించబడినాయి. ప్రజలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. "ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మా జగనన్ననే గెలిపించుకుంటాం" అంటూ వారు నినదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు షేక్ రమణ, కాళ్ళ మురళీ, తులసి, ఉమా, త్రినాథ్, రాంబాబు, ఆసి లక్ష్మీ, శంకర్రావు తదితరులు పాల్గొని కార్యకర్తలకు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అనేది సామాన్య ప్రజల విద్యా మరియు వైద్య హక్కులను హరించే చర్యగా అభివర్ణిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చైతన్యం కల్గించడానికి ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు.



# జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ బెదిరింపులు!

**టీడీఆర్ భూములపై దుష్ప్రచారం నిరాధారం అని బాధితుల ఆవేదన**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 19** :వేపగుంట గ్రామంలో మాస్టర్ ప్లాన్ సదుపాయాల కల్పన కోసం జీవీఎంసీ సేకరించిన భూ ములు ప్రభుత్వ లేదా దేవస్థానం ఆస్తులు కాద ని, స్వయంగా వారు ప్రభుత్వ వేలంలో కొను గోలు చేసిన బంజరు భూములేనని బాధితులు స్పష్టం చేశారు.
డాబా గార్డెన్స్ వి.జె.ఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో బాధితుల తరపున గారపాటి శరత్ చంద్ర మాట్లాడుతూ టీడీఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) అంశంపై జరుగుతున్న దుష్ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని అన్నారు.
జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ తమ వద్ద నుంచి కొంత లాభం ఆశించారని, తాము అందు కు నిరాకరించడంతో తప్పుడు ప్రచారం, బెదిరిం పులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించా రు. మీడియా ద్వారా తాము ఎదుర్కొంటున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలని నిర్ణ యించుకున్నామని చెప్పారు.గతంలో వెలువ డిన టిడిఆర్ పేర్లతో స్వాహా వంటి వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, తమ వద్ద ఉన్న పత్రా లు, కోర్టు తీర్పులు అన్నీ తమ హక్కులకు అనుకూలంగా ఉన్నాయని గారపాటి శరత్ చంద్ర స్పష్టం చేశారు. తగిన నష్టపరిహారం అంది స్తారని నమ్మకంతో ఉన్నామని తెలిపారు.
బాధితులు ప్రభుత్వాన్ని, నగర పాలక సంస్థను అభ్యర్థిస్తూ "నిజాయితీగా భూములు కొనుగో లు చేసిన మాకు న్యాయం జరగాలి అని విజ్ఞప్తి చేశారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఆపాలి - సిపిఎం నాయకులు

**పిఎన్ జన్మను గృహాల బిల్లులు మంజూరు చేయాలి.**
**జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కొరకు అవగాహన.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 19.**ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తలపెట్టిన తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, మండలంలో పీఎం జన్మన్ గృహాల లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని సిపిఎం నేతలు జి నారాయణ, జినబంధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కరీముఖిపుట్టు గ్రామ పంచాయితీ పరిధిలోని నందిమెట్ట గ్రామంలో ఆదివారం పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పూర్తిగా రద్దు చేసేవరకు ప్రజలు చైతన్యంతో పోరాటం ఆదివాసులకు పిలుపునిచ్చారు. హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల వేలాది కుటుంబాలు



చిన్నబిన్నమయ్యే పరిస్థితులు ఎదురవుతాయని, వ్యవసాయ సాగుభూములు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ 3 రద్దు కావడంతో గిరిజన నిరుద్యోగుల యువతకు ఇటీవల మెగా డీఎస్సీలో అతి తక్కువ మందికి ఉద్యోగాలు వచ్చాయని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, లేనిపక్షంలో ఆర్డినెన్స్ జారీ చేసి ప్రత్యామ్నాయమైన జీవోను ఏర్పాటు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన పీఎం జన్మన్ గృహాలకు బిల్లులు విడుదల చేసే విధంగా లబ్ధిదారులు ర్యాలీ, నిరసనలు గ్రామాల పరిధిలో చేయాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఐటీడీఏ పరిధిలోని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు గిరిజన నిరుద్యోగ యువతతో భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీతారాం, చంటిబాబు, రామ్మూర్తి, భగత్ రాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించండి.



**గుమ్మలక్ష్మీపురం. అక్టోబర్ 18.పెన్ పవర్.**కొమరాడమండలం నయ పంచాయతీ.లద్ద గ్రామ ప్రజలు పలు సమస్యలపై కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే%డ% ప్రభుత్వ విప్ జగదీశ్వరి ను ఆదివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామ ప్రజాలు మాట్లాడుతూ.మా గ్రామంలో సుమారుగా 75 ఇల్లు వున్నాయి.ఇప్పటికి మా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదు.గర్భిణీలు. ఆరోగ్య సమస్యలు వచ్చిన ఆసుపత్రికి తీసుకువెళ్లాలన చాలా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్. బిజెపి ఎస్టి జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం. కొండవాడ ఎక్స్ ఎంపీటీసీ మండంగి ప్రసాద్.కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దీపావళి కాంతులు పేద చిన్నారులలో దివ్య జ్యోతులు:వర్తక సంఘం



**గాజువాక పెన్ పవర్: పెన్ పవర్, అక్టోబర్ 19**
దేశమంతా దీపావళి దివ్య కాంతులతో విరజిల్లుతున్న సమయంలో గాజువాక చుట్టుపక్క ప్రాంతంలో చిన్న పిల్లల అనాధ శరణాలయాల్లో దేవుడే దిక్కు అన్నట్టు భవిష్యత్తు అంధకారంగా జీవిస్తున్న పేద చిన్నారులకు, వారి కన్నులలో కూడా దీపావళి కాంతులు విరజిమ్మేటట్లు అత్యంత చక్కటి సేవా కార్యక్రమం చేస్తూ, వారిని కూడా దీపావళి పండుగ సంబరాలలో మమైకం అవ్వడానికి గాజువాక వర్తక సంఘం, గాజువాక చుట్టుపక్క ప్రాంతాల్లో గల స్ఫూర్తి, డిజైర్, జనరేషన్ యువ మరియు ఇతర బాలల అనాధ శరణాలయాల్లో దీపావళి పటాసులు సామాన్లు, మిఠాయిలు, బిస్కెట్స్, చక్లెట్స్ చిన్నారులకు పంచి వారి హృదయాలలో ఆనందాన్ని నింపారు.

ఈ చక్కటి కార్యక్రమంలో కొల్లా గుప్తా మాట్లాడుతూ అందరి చిన్నారులు వలే వీళ్ళ కళ్ళల్లో కూడా ఆనందం చూడాలని, మనసు ఆనందంతో నింపాలని తెలుపుతూ, సదుద్దేశంతో చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ చక్కటి కార్యక్రమంలో గాజువాక వర్తక సంఘం కోశాధికారి చైతన్య ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నంబూరి జగన్నాథరావు, బొగ్గారపు తాతాజీ గారు, గాజువాక వర్తక సంఘ ప్రతినిధులు టాబు సతీష్, వూడా రాజా, కేసారపు సతీష్, కూరా రమేష్, చెక్క బంగార్రాజు, పూసర్ల నాగేశ్వరరావు, పూసర్ల వెంకటేష్, సరస్వతి మూర్తి, పాబోలు ఆంజనేయులు, రెడ్డి , కిషోర్, అర్జున్, గోవింద్ మరియు ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయస్థాయి పోటీలకు గిరిపుత్రులు.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 18.పెన్ పవర్.**మండలంలో జొల్లగూడ, సప్పగూడ గ్రామాలకు చెందిన జితేంద్ర, హర్షవర్ధన్ జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని పీడీ మాధవరావు ఆదివారం తెలిపారు.ఆయన మాట్లాడుతూ.ఈనెల 18న కాకినాడలో జరిగిన 12వ రాష్ట్ర సబ్ జూనియర్ %ఖ%-14 ఫెన్సింగ్ పోటీలలో కాంస్య పథకాలు సాధించారన్నారు. ఫోయిల్ వ్యక్తిగత విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీడీ పేర్కొన్నారు.

# 87 వార్డులో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం





**కూర్మన్నపాలెం : పెన్ పవర్,అక్టోబర్ 19**
జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి కాలనీ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద 87 వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవిందా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నియోజకవర్గ పరిశీలికలు తైనాల విజయ కుమార్ మరియు నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వైసిపి 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు .ప్రభుత్వ ఉన్న ఐదు సంవత్సరాల్లో 7 కాలేజీలు పూర్తయ్యాయి మిగతా కూడా చివర విడతలో ఉన్నాయని వాటిని కూటమి ప్రభుత్వం 17 కాలేజీలను ప్రైవేటు పురం ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చేలా పొన్నాగలు పనుతున్నారని వాటి వల్ల పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారని దానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ గారికి సమర్పించాలని దాన్లో భాగంగా ఈరోజు అ 87వ వార్డు లో కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు 87వార్డు వైఎస్ఆర్సిపిఅధ్యక్షులు బొడ్డ గోవిందా , కణితి గ్రామ దేవతల కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, సీనియర్ నాయకులు ఎన్నేటి. రమణ,ముద్దపు దామోదర్, జిల్లా వైసిపి వాణిజ్య విభాగం కార్యదర్శి దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, బొడ్డ సన్యాసిరావు, కె. కనకలక్ష్మి, జి. రమణమ్మ,,వార్డులో వున్నా
జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు బి. వెంకటసురి,
బి. మోదీనాయుడు,జి. నూకరాజు, పి. గోవింద్,పి. శ్రీను,
వి. ఈశ్వరావు,యస్. పాపారావు, డీ. అప్పడు, నరవ. వెంకటరమణ,
పి. సాంబశివరావు,బి. రాము,బుల్లెట్ రమణ,బి. రాము,యల్. ఐ. సి. నాయుడు, ఆడారి. శ్రీను, డీ. అప్పారావు, జె. బాబ్జి. దాక. వర కృష్ణ,
కె. అప్పలరాజు, యమ్. మురళి, కృష్ణ, గోనప. సన్యాసినాయుడు,
పి. గోవిందరాజులు,బి. వెంకట్రావు,
బి. సన్యాసిరావు,జి. రామారావు, ప్రగడ. శంకరావు, దాక. సత్తిబాబు,
బి. సూరిబాబు,మళ్ల. సూరిబాబు, కొన్న. నారాయణ,పూడి. శ్రీను,టీ. నారాయణరావు, టీ. అప్పారావు,
బి. శివ,డీ. రమణ,వి. సన్యాసిరావు, అతికంశెట్టి. రవి, రామకృష్ణ, రమణ అప్పారావు,డీ. దానంజ్, శ్రవన్,యన్. రవి,విజయ్ కుమార్,
బి. ప్రసాద్, కె. అప్పలతాజు,తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ రద్దు చేయాలంటూ గుమ్మకోట పంచాయతీ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో బహిరంగ సభ



**నంతగిరి అక్టోబర్ 19. పెన్ పవర్** గుమ్మకోట పంచాయతీ కేంద్రంలో హైడ్రో పవర్ ప్రోజెక్ట్ రద్దు చేయాలంటూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సాధన కమిటీ సభ్యుల టోకురు సర్పంచ్ కిల్లో మోస్య అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్. పుణ్యవతి పాల్గొని సమావేశ సభలో ఆమె మాట్లాడుతూ కేంద్ర బీజేపీ, రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం పేరుతో గిరిజనుల బ్రతుకులు బూడిద చేయడానికి సిద్ధమవుతున్నాయని, గిరిజన మంత్రి హైడ్రో పవర్ ప్రాజెక్టు పనులు నిలిపి వేసామనీ మాయ మాటలు తెలుపుతున్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాల జీవో 2,13,51ఎందుకు రద్దు చేయరని, హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణము వలన గిరిజనులకు
ఉద్యోగ అవకాశాలు ఉంటాయాని బూటకపు ప్రసారం చేస్తున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన మ్యాచ్ ఖండ్, సీలేరు విద్యుత్ ప్రాజెక్ట్ లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలంటూ కూటమి ప్రభుత్వానికి ఆమె ప్రశ్నించారు. జివో నంబర్ 3 చట్టబద్ధత ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని,
20 సంవత్సరాల క్రితం పెద గెడ్డ, తోటపల్లి ప్రోజెక్టుల్లో ఎంత మంది రైతులకు భూమికి భూమి ఇచ్చారు, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారని ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ ఆమె ప్రభుత్వానికి ప్రశ్నించారు. ఇప్పుడు హైడ్రో పవర్ ప్రోజెక్ట్ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు హక్కులను ఉల్లాంఘించి అక్రమ అనుమతులు జీ.ఓ లు తీసుకు వచ్చి గిరిజనుల బ్రతుకులు ఛిద్రం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు అక్రమ జీ.ఒ లు అనుమతులు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్సయ,
అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. బి.పోతురాజు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి. బాలదేవ్, గిరిజన మహిళ సంఘం నాయకులు దీసరి దేముడమ్మ, హైడ్రో పవర్ ప్రోజెక్ట్ కో - కన్వీనర్ మజ్జి సురేష్ కుమార్, పోరాట కమిటీ కమిటీ కన్వీనర్ వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, సిపిఎం పార్టీ మండల నాయకుడు సోమెల నాగులు గుజ్జెలి ప్రాంతం పోరాట కమిటీ కన్వీనర్లు జ్యేష్ట వెంకటరమణ, రాకోటి శ్రీనువాస్, సతబి సర్పంచ్ రామయ్య, సతబి ఏరియా పోరాట కమిటీ కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు స్థానిక నాయకులు పెరుమల్ల.అప్పలస్వామి పోయి.రామకృష్ణ మాజీ ఎంపిటిసి ప్రజలు పాల్గొన్నారు.

# దొడ్డి లక్ష్మి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు

- పార్టీ కార్యకర్తలకు క్యాంప్ కార్యాలయంలో క్రాకర్స్ కిట్లు పంపిణీ
- దీపావళి శుభాకాంక్షలు తెలిపిన యువజన ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 19 :** దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మరియు డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి లక్ష్మి కిరణ్ తమ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీఎంసీ 89వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహాన్ని మరింతగా పెంచేందుకు దివాళి క్రాకర్స్ కిట్‌లను పంపిణీ చేశారు. చిన్నారుల నుండి పెద్దలవరకూ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పండుగ సంబరాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడమయింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు షేక్ రమణ, కాళ్ళ మురళీ, తులసి, ఉమా, త్రినాథ్, రాంబాబు, ఆసి లక్ష్మి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్డి లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ పండుగ అనేది కుటుంబం, సమాజం అందరితో కలిసి ఆనందం పంచుకునే సందర్భం. పార్టీలో ప్రతి కార్యకర్త కూడా నా కుటుంబ సభ్యులే. అందుకే వారందరితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ప్రజలతో మమేకమవుతూ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేలా యువజన నేత దొడ్డి లక్ష్మి కిరణ్ కార్యాచరణ సాగుతోంది.

# విశాఖలో గూగుల్ అడుగులు అభివృద్ధి దీపావళి ప్రారంభం!



**బిమిలి, పెన్ పవర్, అక్టోబర్ 19 :**విశాఖపట్నం ఐటీ రంగంలో మరో పెద్ద మైలురా యిని చేరుకుంది. గూగుల్ డేటా సెంటర్ ప్రారం భం నేపథ్యంలో నగరంలో పండుగ వాతావర ణం నెలకొంది. ఈసారి దీపావళి ముందుగానే వచ్చేసింది అని మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు అన్నారు.విశాఖ ప్రజలకు దీపావళి శుభా కాంక్షలు తెలియజేస్తూ ఆయన మాట్లాడుతూ
గూగుల్ డేటా సెంటర్ రూపంలో విశాఖకు కొత్త వెలుగు వచ్చింది. టీసీఎస్, సత్వా, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీ ల రాకతో విశాఖ ఐటీ గమ్యస్థానమని మరోసా రి రుజువైంది, అని పేర్కొన్నారు.
వచ్చే ఏడాది దీపావళి నాటికి మరిన్ని ప్రముఖ ఐటీ, టూరిజం, రియల్ ఎస్టేట్ సంస్థలు విశాఖ లో స్థాపనకు సన్నాహాలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. వాటి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.కూటమి ప్రభుత్వ సారథ్యంలో అభి వృద్ధి కాంతులు రాష్ట్రమంతా ప్రసరించా లని ఆకాంక్షిస్తున్నాను, అని గంటా శ్రీనివాసరావు తెలిపారు.

# సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- ధనుంజయ రెడ్డి పై ప్రభుత్వ వేధింపులు ఆపాలి.
- రెవిన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించిన పాత్రికేయులు.



**ముంచంగి పుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 19.**రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రభుత్వ వైఫల్యాలు, నకిలీ మద్యం రాకెట్ పై వరుస కథనాలు ప్రచురితం చేసిన సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి పై వేధింపులు ఆపి, అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ శనివారం మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘ సభ్యులు ఏకమై మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె భాస్కరరావు, స్థానిక వీఆర్వో సిహెచ్ రమేష్ కుమార్ లకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం పాత్రికేయ మండల కార్యదర్శి ఆర్ నాగభూషణం వారితో మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పాత్రికేయుల స్వేచ్ఛను అనగదొక్కే ధోరణి వ్యవహరిస్తూ ఉందన్నారు. ఇటీవల సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి వేధించడం కూటమి ప్రభుత్వం మానుకోవాలని తెలిపారు. ప్రభుత్వం వైఫల్యాలు, నకిలీ మద్యం రాకెట్, వంటి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులను పత్రికా స్వేచ్ఛ లేకుండా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంఅయిన ఫోర్త్ స్టేట్ ను అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిందని తెలిపారు. పత్రిక స్వేచ్ఛలను హరిస్తూ ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తప్పుపడుతున్నమన్నారు.
ఈ వినతి పత్రం సమర్పణలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు బి శ్రీను, కోశాధికారి జి కోటి బాబు, సంఘ సభ్యులు ఎస్ సురేష్, ఎస్ శంకర్రావు, పాంగి పులిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా హృదయంతో సమాజ ప్రగతి దిశగా కందుల నాగరాజు





**చిన్నారుల శుభకార్యాల్లో పట్టు చీరలు, పసుపు,కుంకుమలతో ఆశీర్వచనం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 19 :** సమాజంలో స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే సేవాభావం అవసరమని జనసేన పార్టీ నాయకు డు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు సేవా కార్య క్రమాలతో సమాజ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన ఆధ్వ ర్యంలో అల్లిపురంలోని ఎల్లపు వారి వీధి ఆశ, నేరెళ్ల కోనేరు గాయత్రి అనే ఇద్దరు చిన్నారుల శుభకార్యాల సందర్భంగా పట్టు చీరలు, పసు పు,కుంకుమలు, వెండి పట్టీలు బహూకరించి ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కందుల నాగరాజు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారానే ప్రజల మనసులు గెలుచుకోవచ్చు. అందుకోసం కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథలు, నిరుపేదలు, చిన్న వ్యాపారులు వంటి వర్గాలకు సహాయం అందిస్తున్నాం అని తెలిపారు. వివిధ సేవా కార్యక్రమాల కింద నూతన వధూవరులకు బంగారు తాళిబొట్లు, చిన్నారుల శుభకార్యాలకు పట్టు వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, డాక్‌యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, కందుల నాగరాజు సమాజ సేవలో ఎన్నోమం దికి ఆదర్శం. నిరంతర సేవా కార్యక్రమాలు చేప డుతున్న ఆయన దాతృత్వం ప్రశంసనీయం అని అన్నారు.

ఈ సందర్భంగా శోభన్ బాబు ఫ్యాన్స్ సిటీ అధ్యక్షుడు కనకరాజు, వార్డు నాయకులు కే.కృష్ణ, సిపిఐ బుజ్జి, కే.అప్పారావు, నాగేంద్ర, కుమారి, శ్రీదేవి, కొండమ్మ, జానకి, వై.ఆది బాబు, బాబులు శీను తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం స్థానికులు కందుల నాయకత్వానికి మద్దతు తెలుపుతూ జేజేలు పలికారు.

## అనధికార మద్యం విక్రయాలపై అవగాహన సదస్సు

### సామాజిక బాధ్యతను ప్రతిబింబించిన ఎక్సైజ్ శాఖ




**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 19:** పెందుర్తి మండలం పిఎస్ఎల్ జంక్షన్ వద్ద అనధికార మద్యం దుకాణాలు (బెల్టు షాపులు) నిర్వహణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఒక విశేషమైన అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ ఎం సరోజి దేవి ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాసరావు నేతృత్వంలో వారి సిబ్బంది సక్రియ పాత్రలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో అనధికార మద్యం విక్రయాల వల్ల సమాజానికి కలిగే దుష్పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించబడింది. ముఖ్యంగా, బెల్టు షాపులు గ్రామీణ ప్రజల ఆరోగ్యం, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ బంధాలను ఎలా ధ్వంసం చేస్తున్నాయో స్పష్టంగా వివరించడమే కాక, చట్టబద్ధ చర్యలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బెల్టు షాపులు లాంటి అనధికార మద్యం విక్రయ కేంద్రాలు నేర కార్యకలాపాలకు దారితీసే ముప్పుగా మారుతున్నాయి. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఇటువంటి సమస్యలను అంతమొందించడం సాధ్యం కాదు. అందుకే ఈ అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం" అని అన్నారు. ఆయన సూచించిన విధంగా, ఇటువంటి దుకాణాలు చూసిన వెంటనే స్థానిక ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ అవగాహన సదస్సు ద్వారా ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో మద్యం నియంత్రణపై తీసుకుంటున్న చర్యలకు ప్రజల్లో విశ్వాసం పెరిగే అవకాశం ఉంది. సామాజిక బాధ్యతతో కూడిన ఈ కార్యక్రమాలు ప్రజలలో చట్టాలపై గౌరవాన్ని పెంపొందించడంలో తోడ్పడతాయి. ముఖ్యంగా, పెందుర్తి ప్రాంతంలో ఇటీవల మద్యం దుర్వినియోగం పెరిగిన నేపథ్యంలో ఇటువంటి కార్యక్రమాలు సమయోచితంగా భావించవచ్చు. ఇందులో ప్రజాప్రతినిధులు, యువత, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉంది. మద్యం నియంత్రణ కేవలం ప్రభుత్వ విధులుగా కాక, ప్రజల భాగస్వామ్యంతో జరగాల్సిన ఉద్యమంగా మలచుకోవాలి. ఈ సదస్సు అనధికార మద్యం వ్యాపారంపై ప్రభుత్వ చర్యలు, ప్రజల బాధ్యతలపై స్పష్టతను ఇచ్చింది. దీనివల్ల అనేక గ్రామాల్లో మద్యం వ్యసనంపై పోరాటానికి ఇది ప్రేరణగా నిలవనుంది.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న డిఆర్ఓ శ్రీనివాసమూర్తి దంపతులు

### డిఆర్ఓ దంపతులకు ఆలయ అధికారులు ఘన సత్కారం



**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 19 :**ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ఒకటైన శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానాన్ని ఆదివారం విజయనగరం జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్ఓ ఎస్. శ్రీనివాసమూర్తి, సతీమణి సమేతంగా దర్శించుకున్నారు. ఆధ్యాత్మికత, విశ్వాసం పరంగా ప్రాధాన్యం కలిగిన ఈ ఆలయంలో వారు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. డిఆర్ఓ దంపతులకు ఆలయ పర్యవేక్షణాధికారి బి. సత్య శ్రీనివాస్, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

ముందుగా కప్పస్తంభం ఆలింగనం చేయించి, అనంతరం స్వామివారి ప్రధానాలయంలో దర్శనానికి అవకాశం కల్పించారు. స్వామివారి సన్నిధిలో వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ పరిపాలనాధికారులు డిఆర్ఓ దంపతులకు శ్రీ స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించి, ఘనంగా సత్కరించారు. అలాగే ఆలయ ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి పాలూరి నర్సింగరావు, సునీల్ కుమార్, ప్రజారవాణా అధికారి పీఆర్ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ప్రదీప్ రంగనాథన్



**"డ్యూడ్" సినిమా ప్రమోషన్‌లో ఆధ్యాత్మిక స్పర్శ**

**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 19 :**ప్రముఖ తమిళ యువ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్, తన తాజా చిత్రం "డ్యూడ్" ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా విశాఖపట్నం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం కు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆలయ పర్యవేక్షణాధికారి బి.సత్య శ్రీనివాస్ హీరో ప్రదీప్ రంగనాథన్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ముందుగా కప్పస్థంభాన్ని ఆలింగనం చేయించి, అనంతరం ప్రధానాలయంలో స్వామివారి దర్శనాన్ని కల్పించారు. ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య వేదాశీర్వచనం అందించగా, దేవస్థాన అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ప్రదీప్ కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింహాచలంలో స్వామివారి దర్శనం చేయడం ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఈ పుణ్యక్షేత్రం ఇచ్చిన శాంతి నాకు జీవితాంతం గుర్తుండిపోతుందని తెలిపారు. ప్రదీప్ ఈ పర్యటనలో భాగంగా తన తాజా చిత్రం "డ్యూడ్" ప్రమోషన్‌ను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, యూత్ పెద్ద సంఖ్యలో హాజరై, ఆయనను చూసేందుకు ఆసక్తి చూపారు. సింహాచలం దర్శనంలో తీసిన చిత్రాలు సోషల్ మీడియా వేదికలపై వైరల్ అవుతున్నాయి. ఈ తరహా దేవాలయ దర్శనాలు ప్రముఖులకు ఆధ్యాత్మికంగా ఊరటను ఇవ్వడమే కాక, అభిమానుల్లో కూడా ఆదరణ పెరగడానికి తోడ్పడతాయి. ప్రముఖులు తమ సినిమాల ప్రచార సమయంలో భక్తి ప్రదేశాలకు వెళ్లటం ద్వారా సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచే ప్రయత్నం చేస్తున్నట్టు భావించవచ్చు. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో "డ్యూడ్" చిత్రం విజయవంతం కావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు చంద్రబాబు మరోసారి దగా

**పెన్ పవర్, అక్టోబర్ 19** అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర తర్వాత ఉద్యోగులకు కేవలం ఒకే ఒక డిఏ ప్రకటించి, ఆర్భాటంగా ప్రచారం చేస్తూ, వారందరినీ పచ్చి దగా చేస్తున్న సీఎం చంద్రబాబు తీరుపై మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేరుగు నాగార్జున సంయుక్త ప్రకటన చేస్తూ ఏమన్నారంటే..

ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపితీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా? నడిరోడ్డు మీద నిలబెడతారా? ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?.

మంత్రివర్గ సమావేశం జరిగిన ప్రతిసారి, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అమలు గురించి, వారికి చెల్లించాల్సిన బకాయిల గురించి మీ నుంచి ప్రకటన వస్తుందని వాళ్లు ఆశగా ఎదురు చూడడం, చివరకు ఉసూరు మనిపించడం మీకు అలవాటుగా మారింది. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరంమీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద కాదు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజల మీద, ఉద్యోగస్తులమీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. మీరుపెట్టే బాధలు భరించలేక ఇప్పుడు వారంతా రోడ్డుమీదకు వస్తున్నారు.

చంద్రబాబుగారుం మీరు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా? అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఖఅన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పీఆర్సీ అంటూ ఊదరగొట్టారు. మరి ఆ సంగతి ఏమైంది?.

నాడు మేం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించా. అంతే కాకుండా అంతే కాకుండా మా హయాంలోనే పీఆర్సీ వేసి, దానికి ఛైర్మన్‌ను కూడా నియమిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐఆర్ ఇవ్వకపోవడం ఒక మోసమైతే, ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందని ఉద్దేశ పూర్వకంగా పీఆర్సీ ఛైర్మన్‌ను వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించకుండా ఉద్యోగస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారు. న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు. ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్ పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇప్పుడు దాని గురించి కూడా ప్రస్తావించడం లేదు.

సీపీఎస్, జీపీఎస్ రెండింటినీ సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ ఎన్నికల ముందు కబుర్లు చెప్పారు. కానీ, వాటిపై ఒక్కసారి కూడా సమీక్షించలేదు. ఇప్పుడేమో సీపీఎస్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఉంది కాబట్టి, అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని కబుర్లు చెబుతున్నారు. మా హయాంలో సీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా జీపీఎస్ తీసుకొచ్చాం. ఇప్పుడు అదే విధానంలోకి కేంద్ర ప్రభుత్వం సహా పలు రాష్ట్రాలు వెళు_న్నాయి.

మరోవైపు ఓపీఎస్ తీసుకొస్తామని మీరు ఎన్నికల ముందు చెప్పారు. మా కంటే గొప్పగా అన్నీ చేస్తామని నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఏమీ చేయకపోగా, ఉద్యోగస్తులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు.

ఇంకా ఉద్యోగులకు ఇవ్వాల్సిన పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ మాటెత్తడం లేదు.

## జిల్లా స్థాయి యోగా పోటీలో ప్రతిభ పరిమళాలు

### రాష్ట్రస్థాయికి ఎంపికైన బొబ్బిలి రామకృష్ణ, లాస్య శ్రీ, హృషీకేశ్






**శృంగవరపుకోట, పెన్ పవర్, అక్టోబరు 19 :** నెల్లిమర్ల శ్రీ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలోని శ్రీ వివేకానంద విద్యా వికాస్ కేంద్రం వేదికగా జరిగిన ఆంధ్రప్రదేశ్ యోగా అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో అనేకమంది అభ్యాసకులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ పోటీల్లో మాస్టర్స్ మెన్ గ్రూప్ సి (వయస్సు 50%–%60) విభాగంలో యస్.కోట పట్టణానికి చెందిన బొబ్బిలి రామకృష్ణ ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో ఆయన ఈ నెల అక్టోబర్ 25, 26 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. యోగా సాధనలో ఆయన చూపిన నిబద్ధత, శారీరక నియంత్రణ, మానసిక ఏకాగ్రతకు ఇది నిదర్శనమని న్యాయనిర్ణేతలు అభిప్రాయపడ్డారు. అలాగే, సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సివైఎం) సంస్థకు చెందిన యువ సాధకులు, సర్వేపల్లి విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అయిన బి. హృషీకేశ్ మరియు బి. లాస్య శ్రీలు సబ్ జూనియర్ విభాగం (8%–%14) సంవత్సరాల వయసు గ్రూపులో ఆకట్టుకునే ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి యోగా పోజులు, స్థిరత, శ్వాస నియంత్రణ న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నాయి. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా యోగ శిక్షకులు సఖినేటి రవి, నడుపూరి పైడిరాజు, బమ్మిడి సన్యాసిరావులు వ్యవహరించారు. వారు అభ్యాసకుల తైలం, సాంకేతికత, స్థిరత ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. పోటీల అనంతరం, ఏ.పి. యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బూర్ల శ్రీధర్, డెంకాడ బీజేపీ నాయకుడు కర్రి కృష్ణ తదితర ప్రముఖులు విజేతలను ఘనంగా అభినందించారు. యువత యోగా వైపు ఆకర్షితమవడం శరీర ఆరోగ్యంతో పాటు మానసిక సమతుల్యతకు దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ పోటీలలో విజేతల ఎంపిక కేవలం స్థానిక గౌరవానికి మాత్రమే కాదు, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని తెచ్చిపెట్టింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత యోగా వైపు ఆకర్షితమవడం అభినందనీయమైన పరిణామం. ఈ విజయాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు యోగా శిక్షకుల సహకారం, ప్రోత్సాహానికి ప్రతిఫలంగా చెప్పవచ్చు. బొబ్బిలి రామకృష్ణ, లాస్య శ్రీ, హృషీకేశ్ లు జిల్లా స్థాయి యోగా పోటీల్లో తమ ప్రతిభతో మెరిసి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందడం గర్వించదగ్గ విషయం. జిల్లా ప్రతినిధులుగా వీరు విశాఖపట్నంలో జరగబోయే పోటీల్లో విజయపథంలో కొనసాగాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిసిసి సంస్థను నిర్వీర్యం చేయవద్దు

- జిసిసి ఉద్యోగుల పరిస్థితి ఏమిటి
- రెవెన్యూ సిబ్బందిని నియమించడం
- పుండు మీద కారం చల్లినట్టు ఉంది
- ఎంపీపీ కోరాబు అనూష దేవి
- జడ్పిటిసి పోతురాజు బాలయ్య



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 19 :**–గిరిజన సహకార సంస్థ ద్వారా నడపబడుతున్న ఎం ఎస్ ఎల్ పాయింట్లు అన్నీ గిరిజన సహకార సంస్థ ద్వారా నడపానీ జిసిసి నిర్వీర్యం చేయవద్దనీ డిమాండ్ చేస్తున్న చింతపల్లి ఎంపిపి కుమారి కోరాబు అనూష దేవి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గిరిజన కార్పొరేషన్ అధ్వర్యంలో ఎం ఎల్ ఎస్ పాయింట్లు ద్వారా సివిల్ సప్లయి కి సంబంధించిన బియ్యం పంచదార మొదలగు నిత్యావసర సరుకులు డిఆర్ డిపోలకు సరఫరా చేసే వారు.దానికి సంబంధించి గిరిజన కార్పొరేషన్ కు కొంత ఆదాయం వచ్చేది అంతేకాకుండా గతంలో బియ్యం ఖాళీ సంచుల ద్వారా కూడ కార్పొరేషన్ కు మంచి ఆదాయం వచ్చేది.తద్వారా కొంతమందికి ప్రత్యక్షం గాను పరోక్షం గా ఉపాధి అవకాశాలు దొరికాయి.కానీ కూటమి ప్రభుత్వం, అధికారులు, గిరిజన కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.అందులో భాగం గానే ఈరోజు ఎం ఎల్ ఎస్ పాయింట్లు అన్నీ సివిల్ సప్లయి వారి ఆదీనంలోని తీసుకుని రెవెన్యూ సిబ్బంది నియమించారనీ అన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్లు లో ఇప్పటివరకు పనిచేసిన గిరిజన కార్పొరేషన్ ఉద్యోగుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు.రెవెన్యూ శాఖలో పనిభారం ఎక్కువై ఇప్పటికే సతమతమౌతున్న ఉద్యోగులకు పుండు మీద కారం జల్లే చందంగా ఎం ఎల్ ఎస్ పాయింట్లు బాధ్యతలు అప్పజెప్పడాన్ని ఉద్యోగులు తీవ్ర మనస్తాపం చెందుతున్నారనీ అన్నారు.అదే క్రమంలో సివిల్ సప్లయి పై ఆధారపడి మనుగడ సాగిస్తున్న గిరిజన కార్పోరేషన్ పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు.ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి ప్రత్యక్షం గా పరోక్షం గా ఎంతోమందికి ఉపాధి చూపిన గిరిజన సహకార సంస్థ,ఇటు అధికారుల నిర్లక్ష్యం,అటు ప్రభుత్వ ఉదాసీన వైఖరి వలన నిర్వీర్యం అయ్యే దశలో ఉందనీ అన్నారు.ఇంత జరుగుతున్నా గిరిజన సహకార సంస్థ ఎండీ గానీ, పాలక మండలి గానీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు అసలు పాలక మండలి ఉందా లేదా అని ప్రశ్నించారు.ఈరోజు సంస్థలో అనేక అక్రమాలు అవినీతి జరుగుతున్నా ఎండి గారు గానీ పాలక మండలి గానీ పట్టించుకొకపోవడం దారుణం అని మండిపడ్డారు.ఇప్పటికైనా జిసిసి ఎండీ గారు పాలకమండలి స్పందించి ఎం ఎల్ ఎస్ పాయింట్లు అన్నీ జిసిసి ఆద్వర్యం లోని వచ్చే లా చేసి సంస్థ మనుగడను కాపాడి సంస్థ ను పూర్వవైభవం లోని తెచ్చేదానికీ కృషి చేయాలని కోరుతున్నాం.

## కాకినాడ జిల్లా ప్రజలకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దీపావళి శుభాకాంక్షలు



**కాకినాడ రూరల్ ,పెన్ పవర్, అక్టోబర్ 19:**వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలందరికీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, "కాలుష్యం లేని దీపావళిని జరుపు కోవాలి. ఆనందం, సంతోషం, సఖ్యత నిండిన పండుగగా దీపావళి ప్రతి ఇంటిని వెలిగించాలి" అన్నారు."చీకటిపై వెలుగు విజయం సాధించినట్లే, ఈ దీపావళి మీ జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి, శ్రేయస్సు, విజయాలతో నిండిపోవాలని కోరుకుంటున్నాను. ప్రతి ఇంటా సుఖ సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆకాంక్షిస్తున్నాను" అని సతీష్ బాబు పేర్కొన్నారు.

## దీపావళి బాణసంచా దుకాణాల్లో భద్రతా చర్యలు పాటించాలి

**ఎస్సై మోహన్ కుమార్**






**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 19:**దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా దుకాణాల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్ సూచించారు. ఆదివారం కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బాణసంచా దుకాణాలను ఎస్సై మోహన్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మొత్తం 5 దుకాణాలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.దుకాణ యజమానులు కచ్చితంగా భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆయనఆదేశించారు. ఇనుప రేకులతోనే దుకాణాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలు సురక్షితంగా అమర్చాలని సూచించారు. అగ్ని ప్రమాద నివారణ కోసం ఇసుక, నీరు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. దుకాణాల పరిసరాల్లో ఎవరూ పొగ తాగకుండా జాగ్రత్తలు తీసుకోవా లని, హెచ్చరిక బోర్డులు తప్పని సరిగా ఉంచాలని సూచించారు. నిర్దేశించిన పరిమాణంలోనే బాణసంచా నిల్వ ఉంచాలని, 18 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారితో వ్యాపారం చేయించ కూడదని హెచ్చరించారు.ప్రజల భద్రతే ప్రాధాన్యమని, దీపావళి పండుగను సురక్షితంగా,ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై మోహన్ కుమార్ సూచించారు.

## కొవ్వూరులో దీపావళి బాణాసంచా విక్రయాల షాపుల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలన

- జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.మార్టిన్ లూథర్ కింగ్





**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 19:**దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం కొవ్వూరు పట్టణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పటాకుల లైసెన్స్ షాపులను, అక్కడ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, షాపుల నిర్వాహకులకు తగిన సూచనలు చేయడం జరిగిందని జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.మార్టిన్ లూథర్ కింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పటాకుల షాపుల్లో ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును పరీక్షించారు. అలాగే అగ్నిమాపక సిబ్బందితో కలిసి భద్రతా ప్రమాణాలు, అగ్ని నిరోధక చర్యలు, షాపుల మధ్య దూరం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి షాపుల్లో తగినంత మట్టి, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, విక్రేతలు సురక్షిత దూరం పాటిస్తూ, అగ్నిమాపక శాఖ సూచనలు కచ్చితంగా పాటించాలన్నారు. దీపావళి సందర్భంగా ప్రజల భద్రతను కాపాడటానికి అగ్నిమాపక శాఖ పూర్తి సన్నద్ధతతో ఉందని జిల్లా అధికారి తెలిపారు.

# పది లక్షలు విలువైన 97 కేజీల గంజాయి స్వాధీనం






- రెండు వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లు, నగదు,స్వాధీనం.
- చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా.

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 19:**–చింతపల్లి మండలం, అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నవరం పంచాయతీ గొడ్డు గుర్రాల మెట్ట ప్రాంతంలో చింతపల్లిసర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .వినోద్ బాబు ,అన్నవరం ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలులో గంజాయి బయటపడింది

ఏజెన్సీలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. ఆదివారం స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై అటుగా ప్రయాణిస్తుండడంతో వారిని ఆపి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. కొంతసేపటి తర్వాత సుజుకి ఎర్టిగా కారు ,టాటా ఏసి వ్యాన్ అటుగా వస్తుండడంతో వాహన తనిఖీలలో భాగంగా వాహనాలను ఆపి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నాలుగు చక్రాల వాహనాలపై అనుమానం రావడంతో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో టాటా ఏసీ వ్యాన్ వాహనం అడుగు భాగంలో గంజాయిని ఉంచి దానిపై అనుమానం రాకుండా ప్లేట్లను పరిచారన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వాహనం అడుగు భాగంలో గంజాయిని ఉంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. తనిఖీల్లో భాగంగా సుమారు 97 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో అక్రమ రవాణాకు సంబంధం ఉన్న ఏపీ 31 టిఎఫ్ 57 83 నెంబరు గల టాటా ఏసీ వ్యాన్ తో పాటు టిఎస్ 16 ఈటి 69 83 నెంబరు గల సుజుకి ఎర్టిగా కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో నాలుగు చక్రాల వాహనాలకు ముందు ద్విచక్ర వాహనదారులు పైలట్లుగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో ఎవరైనా ఉన్నారా? లేదా అనే విషయాలపై రెక్కి నిర్వహించారు అన్నారు దీంతో పట్టుబడిన వారి నుంచి పూర్తి వివరాలు సేకరించగా మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని విషయం వెలుగు చూసిందన్నారు ఈ సందర్భంగా వాహనాలలో అక్రమంగా రవాణా చేస్తున్న 97 కిలోల గంజాయి తో పాటు రవాణాకు కారణమైన రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా 1 లక్ష, 7వేల, 900 నగదును, ఎనిమిది మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బయట మార్కెట్లో సుమారు పది లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ మేరకు అక్రమ రవాణాకు కారణమైన తొమ్మిది మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు .మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే పరారీలో ఉన్న వారిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు.




ఇదిలా ఉండగా పట్టుబడ్డ వారిలో నలుగురు తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందినవారుగా గుర్తించామన్నారు. అలాగే ముగ్గురు చింతపల్లి మండలానికి చెందినవారుగా మరో ఇద్దరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మన్యం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించడంతోపాటు ,విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .వినోద్ బాబును ,అన్నవరం ఎస్సై వీరబాబును ఏఎస్పీ నవజ్యోతి మిత్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై వి వెంకటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శాలివాహనుల (కుమ్మరి)సమస్యల పరిష్కారానికి కృషి..

### రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్



**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 19**

శాలివాహనులు (కుమ్మరి వృత్తి) సామాజిక వర్గం క్షేత్ర స్థాయిలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాలివాహన సంక్షేమ సంఘ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ పేరేటి ఈశ్వర్ అన్నారు.కపిలేశ్వరపురం మండలం లోని నల్లూరు గ్రామంలో కుమ్మరి కార్మికులు, ఆ సామాజిక వర్గం వారితో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారని, ముఖ్యం గా భారతదేశ సంస్కృతి లో ప్రాచీన చరిత్ర ఉన్న కుమ్మరి వృత్తి దారులు పడుతున్న ఇబ్బందుల గూర్చి తాను రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వారి సమస్యలు తెలుసుకుంటున్నాను.కుమ్మరి వృత్తి చేసేందుకు అవసరమైన మట్టి లభించక,కుండలు,దీపం ప్రమిదలు.మట్టి ముకుళ్ళు,వంట పాత్రలు వంటివి చేసి కాల్చేందుకు అనువైన ప్రదేశాలు లేక, తయారు చేసే క్రమం లో అధికారుల ఒత్తిడులు వంటి సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు.అన్నారు. కుమ్మరి వృత్తిదారులకు ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇప్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.అలాగే వారికి అవసరమైన యంత్ర పరికరాలు, అను వైన స్థలం, పింఛన్లు ఇప్పించేందుకు ప్రభుత్వం తో మాట్లాడరానున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వర్ ను గ్రామ పెద్దలు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.

## కెఆర్ పురం ఐటీడీఏ కు జాతీయ అవార్డు

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు

**ఏలూరు అక్టోబర్ 20 పెన్ పవర్** : గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో ఐటీడీఏది కీలక పాత్ర వహిస్తోందని ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ అన్నారు.జాతీయ గుర్తింపు వచ్చే విధంగా పనిచేసిన ఉద్యోగులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకుఐటీడీఏ చైర్మన్ (కలెక్టర్)కు, పీఓ కు ఎంపీ లేఖ రాశారు. ఐటీడీఏ రాష్ట్రంలోనే ఉత్తమ ఐటీడీఏ గా ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్ అవార్డు అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల విజయవంతానికి కృషి చేయటం, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు, గ్రామసభలు పెట్టి ప్రజల సమక్షంలోనే సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి పనుల్లో ఐటిడిఏ అధికారులు కనబరుస్తున్న ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషం కలిగించిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర పురోగతికి అర్థం ఉంటుందని టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చెప్పిన విషయాన్ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరంలో జీవో 3 తీసుకువచ్చి గిరిజనులలో మనోధైర్యాన్ని నింపిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. గిరిజన ఆవాసాలు కూడా మైదాన ప్రాంతాలతో అనుసంధానమై ప్రగతికి బాటలు వేయాలని, అందులో భాగంగానే గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వావలంబన

?కల్పించాలనే లక్ష్యంతోనే వెనుకబడ్డ గిరిజన ప్రాంతమైన జీలుగుమిల్లి వద్ద నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు తాను కృషి చేశానని స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా అధికారులు తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించడానికి ఎంపీగా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఉత్తమ ఐటీడీఏ గా ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభియాన్ అవార్డు రావడానికి కారణమైన ఐటీడీఏ చైర్మన్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ప్రాజెక్టు అధికారితో పాటు డివిజన్, మండల అధికారులు, ట్రైనర్స్, గ్రామస్థాయిలో పనిచేసిన ఇతర ఉద్యోగులు అందరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో పనిచేసి గిరిజన జీవితాల్లో వెలుగులు నింపేందుకు మరింత కృషి పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా గిరిజను దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధారమ్మ తల్లి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 19:** పట్టణ శివారు ఏలేరు జలాశయం దగ్గర లో సుమారు 50 సంవత్సరాల క్రితం నెలకొల్పిన గాంధారమ్మ తల్లి ఆలయం శిధిలావస్థకు చేరుకుంది. ఏలేశ్వరం పట్టణానికి చెందిన కోరాడ వీర్రాజు కృషితో అమ్మవారికి నూతన ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో వీర్రాజు అమ్మవారి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు పుర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిడగం వెంకటేశ్వరరావు, ఆలయం నిర్మాణ కర్త కోరాడ వీర్రాజు మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు అల్లూరి సీతారామరాజు సొసైటీ కార్మికుల ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మాణం చేపట్టి నిత్యం ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి నిత్యం పూజలు అందించేవారు అన్నారు. 54 సర్వే నెంబర్ క్వారీలు మూతపడడంతో భక్తులు రద్దీ తగ్గి ఆలయం శిథిలావస్థకు చేరింది. అయితే కోరాడ వీర్రాజు అనే వ్యక్తికి పలుమారులు అమ్మవారు కలలో దర్శనం ఇచ్చి ఆలయ నిర్మాణం చేపట్టాలంటు తెలిపిందన్నారు. దీనిని పలువురు పెద్దలను సంప్రదించి తెలపగా వారి సూచనలతో గాంధారమ్మ తల్లి అమ్మ వారి ఆలయం నిర్మాణం చేపట్టి విగ్రహాన్ని నిలబెట్టి అమ్మవారి సోదరుడు అయిన పోతురాజు బాబు విగ్రహాన్ని నిలపడం జరిగిందన్నారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు సహాయ సహకారాలు అందించారని వీర్రాజు తెలిపారు. తొలుత అమ్మవారికి పూజాధికాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన పుర ప్రముఖులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, ఎండి అధికార్, బదిరెడ్డి గోవింద్, బొదిరెడ్డి గోపాలకృష్ణ, సుంకర రాంబాబు, గిడిజాల రాజా, శిడగం భాస్కరరావు, శిడగం రామకృష్ణ, బోగ కృష్ణ,వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# కార్తీక మాసంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈవో

**అన్నవరం, పెన్ పవర్, అక్టోబర్ 19 :** కార్తీకమాసంలో అన్నవరం దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో సుబ్బారావు వెల్లడించారు. కొండపైన ఆయన కార్యాలయంలో కార్తీకమాసం ఏర్పాట్లపై ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైన మాసమని ఈ మాసంలో ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్తీకంలో దశమి, ఏకాదశి ,పౌర్ణమి, సోమ, శనివారాలలో మాత్రమే అన్నదానం ద్వారా భోజన ప్రసాదం అందిస్తామని మిగతా రోజులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు పులిహోర దద్దోజనం అందిస్తామన్నారు. చిన్న పిల్లలకు పాలు బిస్కెట్లు వంటి అల్పాహారాన్ని పంపిణీ చేస్తామన్నారు. ఈనెల 21న ఆకాశదీపం కార్యక్రమం ద్వారా కార్తీక మాసం ప్రారంభమవుతుందని 27 నుంచి స్వామి ఆలయానికి పూర్తి సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. 27న స్వామి అమ్మవార్లకు స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం జరుగుతుందన్నారు. క్షీరాబ్ది ద్వాదశి నాడు తెప్పోత్సవం అదే రోజు ఉదయం సత్య జ్యోతి గ్రామంలోని పలు విధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నవంబర్ 5వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా మధ్యాహ్నం సత్య రథం ద్వారా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ కార్యక్రమం



సాయంత్రం పంపానది తీరంలో పంపాహారతులు రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల రోజులపాటు ప్రభుత్వంలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని సహకరించాలని ఈవో కోరారు.

మౌలిక సౌకర్యాలు వసతులపై మాట్లాడని ఈవో..... అన్నవరం సత్యదేవుని ఆలయానికి కార్తీక మాసంలో వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులు యాత్రికుల కోసం అన్నవరం కొండపై కల్పించాల్సిన మౌలిక వసతులు సౌకర్యాలపై ఈవో సుబ్బారావు ఎటువంటి వివరాలు వెల్లడించకపోవడం విశేషం. ప్రతిరోజు కొండకు సుమారు 40వేల మందికి పైగా భక్తులు తరలి వస్తారనే అంచనా అధికారుల్లో ఉంది. దర్శన క్యూ లైన్లు, వ్రత మండపాలు, ఆలయ పరిసర ప్రదేశాలలో భక్తుల రద్దీ కనుగుణంగా ఏర్పాట్లు, సెక్యూరిటీ వ్యవస్థ, ట్రాఫిక్ సీసీ కెమెరాలు పర్యవేక్షణ వంటి అంశాలపై ఈవో మాట్లాడకపోవడం ఆశ్చర్యకరం. కార్తీక మాసం ఏర్పాట్లపై అవగాహన లేకపోవడమే గాక క్షేత్రస్థాయి అధికారుల మీదే పూర్తిగా వదిలేయడం ఆయన పరిపాలనకు అద్దం పడుతోంది. రెవెన్యూ శాఖ నుంచి రావడంతో దేవాదాయ శాఖ మీద పట్టు లేకపోవడం కేవలం స్వామి అమ్మ వార్ల పూజా కార్యక్రమాలకే పరిమితం కావడం విడ్డూరం. అన్నవరం దేవస్థానం పరిపాలనను గాలికొదిలేసి "అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే" అన్న చందాన ఏడాదికాలంగా ఈవో పరిపాలన సాగుతుందంటే అతిశయోక్తి కాదు.

# ఘనంగా రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం..

రైతుల సంక్షేమమే లక్ష్యం: రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం









**కోరుకొండ, రాజానగరం, అక్టోబర్ 19:** రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మరియు అభినందన సభ ఆదివారం ఉదయం రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. చైర్మన్ గా తనకల రమణమ్మ నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఆర్థిక మంత్రి, సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి,రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి మరియు ఎమ్మెల్సీ పెరబత్తుల రాజశేఖర్ టీడీపీ నాయకులు కొత్తపల్లి ఆశిష్ లాల్, కూడా పాల్గొని నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు,నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులను ఉద్దేశించి,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్‌లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, రైతులకు సరైన ధర లభించేలా కమిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు. బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రాజానగరం ప్రాంత రైతుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, కొత్త పాలకమండలి రైతులకు మరియు వ్యాపారులకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# అనాధ శవాన్ని కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన వివేకానంద సేవా సమితి.



**ఏలేశ్వరం, పెన్ పవర్,అక్టోబర్19:** మండలం పరిధి యర్రవరం గ్రామం నేషనల్ హైవే-16 అవుట్ చెక్ పోస్ట్ వద్ద చాలా కాలం నుంచి కత్తల కృష్ణ (68) ఆదివారం మృతి చెందారు. ఎవరూ తెలియని అనాధ సాధువు గా ఈ ప్రాంతంలో బిక్షం ఎత్తుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కత్తల కృష్ణ ఆకస్మాత్తుగా మృతి చెందడంతో అనాధ శవంద భావించి వివేకానంద సేవా సమితి సభ్యులు ఖననం నిమిత్తం ఏర్పాట్లు చేయగా, సాధువు మరణించాడని అనేక సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టు చేయగా, రాజమండ్రిలో నివాసం ఉంటున్న కత్తల కృష్ణ మరణించాడు అనే వార్త తెలుసుకుని కూతురు యాళ్ల సుజాత,అల్లుడు సత్యనారాయణ యర్రవరం గ్రామం చేరుకుని కత్తల కృష్ణ సాధువును రాజమండ్రి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో వివేకనంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,సభ్యులు కడలి సత్యనారాయణ,సారా శ్రీను,రాజు,అడపా శివ,కానిస్టేబుల్ రాజు,పల్లి వాసు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి వారి గరుడ సేవకు తరలివచ్చిన భక్త జనం.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 19:** మండల కేంద్రమైన ఆలమూరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి కి శనివారం గరుడ సేవ నిర్వహించారు. గరుడ వాహనంపై స్వామివారిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి గ్రామోత్సవం జరిపించారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో గరుడసేవకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా స్వామివారికి ఆలయ అర్చక స్వాములు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని గరుడ వాహనంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. గరుడ వాహనానికి ముందుగా జనార్ధన స్వామి, అయ్యప్ప స్వామి మహిళా భక్తమండలి ఆధ్వర్యంలో స్వామి వారి భక్తి గీతాలు అనుగుణంగా కోలాట నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. గరుడ వాహనంపై స్వామివారిని ఆలమూరు పురవీధులలో నిర్వహించిన గ్రామోత్సవంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి పాపారావు, వంటిపల్లి కాశీ విశ్వనాథం,ఈదల నల్లబాబు, వంటిపల్లి సతీష్ కుమార్, నెక్కంటి మధు, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కొప్పాడి జయరాజ్, బొబ్బా రాంబాబు, భజన మండలి సభ్యులు కోలాటం సభ్యులు,ఆలయ ఈవో బి నరేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22 నుంచి అర్బన్ స్కూల్స్ విద్యార్థులకు ఆటల పోటీలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 20** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ అంతర్ జిల్లాల పోటీలలో భాగంగా రాజమహేంద్రవరం అర్బన్ పాఠశాల ల విద్యార్థులకు పోటీలు స్థానిక ఎస్ కే వి టి హై స్కూల్ లో ఈనెల 22 నుంచి ప్రారంభమగునని అర్బన్ రేంజ్ డి వై ఈ ఓ దిలీప్ కుమార్ తెలిపారు. 22వ న అండర్ 14,17 బాలికలకు , అండర్ 17 బాలుర వాలీబాల్ సెలక్షన్స్, అక్టోబర్ 25న బాలురకు గేమ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

పై తేదీలలో కబడ్డీ, వాలీబాల్, కోకో, యోగ,చెస్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 30 వ తారీకు న బాలుర అథ్లెటిక్స్ పోటీలు, అక్టోబర్ 31 న బాలికల అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని దిలీప్ కుమార్ తెలిపారు. ఈ మండల పోటీల ను రాజమండ్రి అర్బన్ మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జె. రాజ్ కుమార్ నిర్వహిస్తారు. పోటీలకు అన్ని ప్రభుత్వ,మున్సిపల్, ఎయిడెడ్ రికగ్నైజేడ్ ప్రైవేట్ స్కూల్స్ నుండి విద్యార్థులు ఈ మండల స్థాయి పోటీలలో పాల్గొనవచ్చునన్నారు.

# వైజాగ్ లో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుపై హర్షం

- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 19:** అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ కేంద్రాన్ని వైజాగ్ లో ఏర్పాటు చేయడం దేశానికి గర్వకారణం అని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డణుమగు రవికుమార్ అన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో జి ఎస్ ఎం గార్డెన్ వద్ద మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదట కృత్రిమ మేధస్సు గూగుల్ కేంద్రంగా వైజాగ్ నిలవనుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పెరగనుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ వలనే ఈ గూగుల్ ఏ ఐ ప్రాజెక్టు సహకారమైందని అన్నారు. 88 ,6 28 కోట్ల పెట్టుబడితో టేక్ దిగ్గజం ఏర్పాటు చేయనున్నట్లు అని తెలిపారు. దీనితో 1.88 లక్షల మందికి ప్రత్యక్ష ,పరోక్ష ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాదు నగరం మైక్రోసాఫ్ట్ అని అభివృద్ధి చేసినట్లు వైజాగ్ ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో గూగుల్ ఏఐ హబ్బును ప్రపంచ స్థాయికి తీసుకువెళతారని అన్నారు డబల్ ఇంజిన్ నినాదంతో రాష్ట్రం ,దేశం మరింత అభివృద్ధిలో సాగుతుందని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని జాతీయ రహదారులు ,సిసి రోడ్లు, బిటి రోడ్లు అభివృద్ధికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో అభివృద్ధి సాగుతున్నట్లు అని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జిలుగుమిల్లి జగదాంబ సెంటర్ రింగ్ రోడ్డు అభివృద్ధి తోపాటు, పాపికొండలు విహార యాత్రలకు కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేసి మరింత అభివృద్ధి దిశగా పాలన సాగుతుందని అన్నారు.

# రైతులందరికీ దీపావళి శుభాకాంక్షలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 19 :** మండలంలోని రైతులు కుటుంబ సభ్యులకు దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు అన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నియమాలతో కుటుంబ సభ్యులు పండుగ జరుపుకోవాలని సూచించారు. యువత బాణాసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నందున అప్రమత్తతో పండుగ జరుపుకోవాలని అన్నారు. సొసైటీ పరిధిలోని రైతులందరికీ కార్యాలయంలో ఎటువంటి పనులు ఉన్న తక్షణమే తనను సంప్రదించాలని సూచించారు. తన పరిధిలో ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను అందించడానికి కృషి చేస్తానని అన్నారు.

# పేకాడుతున్న ఆరుగురి అరెస్టు,43 వేల రూపాయలు స్వాధీనం



**గోకవరం,పెన్ పవర్,అక్టోబరు 19 :** నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ ఆదేశాలతో సిఐ సత్యకిషోర్ పర్యవేక్షణలో తనకు రాబడిన సమాచారంతో ట్రైనీ ఎస్సై పి నాగమణి,ఇతర సిబ్బందితో సింగరమ్మ చింత ప్రాంతంలో పేకాడుతున్న ఆరుగురి వ్యక్తులను అరెస్టు చేసి వారివద్ద నుండి 43 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివిఎస్వీ పవన్ కుమార్ తెలిపారు. మండలంలో పేకాట,గుండాట, ఆన్లైన్ బెట్టింగ్ వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం నేరుగా ఎస్సై వాట్సాప్ నెంబరు 9440904830 కు అందజేయాలని సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇచ్చి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై అన్నారు.

# దీపావళి సందర్భంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు - కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 19:** ఈ నెల 20వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ వేదికను రద్దు చేయడం జరిగిందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు. జిల్లా ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా, భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ జరుపు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలకు కలెక్టర్ షణ్మోహన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 19** : జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఏలేటి పెద్ద వీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1970–75 మధ్యలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కాట్రావులపల్లి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ గెట్ టుగెదర్ కార్యక్రమంలో వీరంతా పాల్గొన్నారు. వీరు సుమారు అర్ధ శతాబ్దం తర్వాత ఒకే వేదికపై సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. వృద్ధాప్య దశకు చేరుకున్న వారంతా ఎక్కడెక్కడో స్థిర పడటంతో పాటు కొంతమంది పదవీ విరమణ పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం పిలుపు ఉత్సాహం నింపింది. హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, చెన్నై వంటి దూర ప్రాంతాలలో స్థిరపడిన సుమారు 75 మంది పాఠశాలలో తోటి స్నేహితులతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా పలువురిని సాలువాలు, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఇప్పటికే తమతో చదువుకున్న కొంతమంది మృతి చెందడంతో వారి మృతికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన కాట్రావులపల్లి నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు (బుల్లబు), గ్రామ సర్పంచ్ పిట్ట సుగుణ రావు, షేక్ జిన్నా, కొంగర వెంకటనారాయణ, ఏలేటి పద్మ ప్రసాద్, జల్లంగి వీరభద్రరావు, కృష్ణ ప్రసాద్, వెంకట్రావు, దేవ గుప్తాపు, వెంకట్రావు, కాట్రావులపల్లి ప్రధానోపాధ్యాయులు తాతపూడి వెంకటరమణ పాల్గొన్నారు.

## తొమ్మిది బాణాసంచా దుకాణాలకు మాత్రమే అనుమతి.

ఎస్సై నరేష్



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్,19:** మండల పరిధిలో 9 బాణాసంచా దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి.నరేష్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఇందులో కొత్తూరు సెంటర్లో 4 దుకాణాలు,ఆలమూరులో 1, చొప్పెల్లలో 1, చెముడు లంకలో 2, మడికిలో 1 గా మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అనుమతులు పొందిన వ్యాపారులు తమ దుకాణాలను గ్రామ శివారున బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అభిరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 19**: రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కేక్ కటింగ్ నిర్వహించి అభిరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను అభినందించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు.

## భగవద్గీత తో శాంతి కలుగుతుంది




**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 19:** శ్రీకృష్ణుడి ప్రసాదం వలన మానవుని శరీరం ,ఆత్మ ఒక్కటిగా మారతాయని ఇస్కాన్ శ్రీ రాధా దామోదర సేవ ట్రస్ట్ మాతాజీ గీతావలి అన్నారు. ఆదివారం జీలుగుమిల్లి లోని ఇస్కాన్ టెంపుల్ లో శ్రీ రాధా దామోదర్ సేవా ట్రస్టు ద్వారా గ్రామస్తులకు హరే కృష్ణ మంత్రాన్ని ఉపదేశించారు. అలాగే భగవద్గీత పారాయణం యొక్క విలువలను తెలియజేశారు. ఈ సందర్భంగా గీతావలి మాతాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంటిలో భగవద్గీత ఉండాలని భగవద్గీత చదవడం ద్వారా సంఘంలో శాంతి కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను అనుసరించి జీవించాలని సూచించారు. హరే కృష్ణ, కృష్ణ కృష్ణ, హరే హరే మంత్రం ద్వారా మానవుని శరీరం ఆత్మ ఒక్కటిగా ఉంటుందని అన్నారు. జీలుగుమిల్లిలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి స్వర్గీయ కేఎల్ నరసింహారావు స్థలాన్ని అందించారని, శ్రీ రాధా దామోదర్ సేవా ట్రస్ట్ ఫౌండర్ ఆచార్య ఏసీ భక్తి వేదాంతి స్వామి శ్రీల ప్రభు పాద ద్వారా ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం జరుగుతుందని మాతాజీ పేర్కొన్నారు. శ్రీకృష్ణుని కరుణా కటాక్షంతో జీలుగుమిల్లిలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు జి, శ్రీనిధి ప్రభు, గ్రామస్తులు, సుబ్రహ్మణ్యం మాస్టారు, గంగాధర్, రవి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఏఎంసీ నూతన పాలకవర్గం రంగ ప్రవేశం





- నూటికుర్తి విజయకుమారి డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం
- పెనుమాదం గ్రామానికే గర్వకారణం

**పెనుమంట్ర, అక్టోబర్ 19,పెన్ పవర్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని ఏఎంసీ కార్యాలయ ప్రాంగణం పూలతో, పతాకాలతో ముస్తాబై ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కిన్జరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు.

మంత్రులు నూతన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలుపుతూ రైతుల ఆర్థిక బలం పెంచే వేదికగా వ్యవసాయ మార్కెట్లు నిలవాలి. సాంకేతిక సదుపాయాలతో మార్కెట్లను ఆధునీకరించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ వేడుకలో కోడి విజయభాస్కర్ అధ్యక్షుడిగా, 14 మంది డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. వీరిలో పోడూరు మండలం పెనుమదం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు నూటికుర్తి శ్యాంబాబు సతీమణి నూటికుర్తి విజయకుమారి డైరెక్టర్‌గా నియమితులవడం విశేషం.

మంత్రులు నూతన పాలకవర్గ సభ్యులను సత్కరించగా, స్థానిక ప్రజలు పూలదండలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా నూటికుర్తి శ్యాంబాబు దంపతులను మంత్రులు అభినందించి, పార్టీ మరియు ప్రాంతీయ అభివృద్ధిలో వారి సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ రైతుల ఉత్పత్తులకు న్యాయమైన ధరలు దక్కేలా, పారదర్శకతతో, అభివృద్ధి లక్ష్యాలతో కొత్త పాలకవర్గం ముందుకు సాగుతుంది. పాలకొల్లు ఏఎంసీ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు.

పాలకొల్లు, పోడూరు, పెనుమదం, వేడంగి, జిన్నూరు తదితర ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కూటమి ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుక ప్రాంగణం పూలతో అలరారగా, రైతు బజార్ కొత్త దిశగా అడుగుపెట్టినట్లు కనిపించింది.

## శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయంలో మాజీ ఎంపీ మార్గాని లక్ష బిల్వార్చన పూజలు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 20:** శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయంలో ఆదివారం సతీసమేతంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి లక్ష బిల్వార్చన పూజలు చేశారు. తొలుత గోదావరి నది మాతల్లి కి, గోమాతకు పూర్ణకుంభంతో ప్రదిక్షణలు చేస్తూ విశేష పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచరణ మధ్య ఉమా మార్కండేయ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గాని నాగేశ్వరరావు, దంపతులు, మార్గాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి. ఎస్. ఐ హరీష్ కుమార్



**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 19** :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం లో సోమవారం దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దిష్ట ప్రదేశాల్లోనే బాణాసంచా విక్రయాలు సాగించాలని రూరల్ సి ఐ దొరరాజు, అంగర ఎస్ ఐ హరీష్ కుమార్ లు తెలిపారు. అనుమతుల్లేకుండా విక్రయాలు సాగిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచా విక్రయాల వద్ద షాపుల వద్ద ఏ విధమైన ప్రమాదాలు జరుగకుండా రక్షణ ఏర్పాట్లు ముందుగా అనుమతి పొందిన విక్రయ దారులకు సూచించిన విధంగా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని లేని యడల వారి వారి తాత్కాలిక పర్మిట్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే దీపావళి పండుగ ను ప్రజలు సురక్షితంగా,ఆనందంగానూ జరుపుకోవాలన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా యర్రంశెట్టి పోలవరం ప్రమాణ స్వీకారం.

గదరాడ నుండి భారీ బైక్ ర్యాలీగా జనసైనికులు.





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 19:** రాజానగరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా జనసేన నాయకులు యర్రం శెట్టి పోలారావు, వాకపల్లి రాజా ఆదివారం ఉదయం రాజానగరం రాయల్ కన్వెన్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పోలరావు గాదరాడ నుండి రాజానగరం వరకు జనసేన నాయకులతో కలిసి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అడపా శ్రీనివాస్,కోరుకొండ సొసైటీ డైరెక్టర్ దేవన దుర్గాప్రసాద్, అయోధ్య, చెక్కిరెడ్డి దొరబాబు, ప్రగడ జోగారావు, దొరబాబు,ప్రగడ దేవి ప్రసాద్, ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డా.పెరుమాళ్ళు దంపతులను సత్కరించిన గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 19:** రాజమహేంద్రవరంలోని ఆదర్శ్ న్యూరో అండ్ గైనిక్ హాస్పిటల్ అధినేత డా.పెరుమాళ్ళు ఆదివారం కుటుంబ సమేతంగా పట్టిసం నిధికి వచ్చారు. ఈ నేపద్యంలో జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ డా.పెరుమాళ్ళుని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డా.పెరుమాళ్ళు, డా.పద్మజ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంటా కృష్ణ మాట్లాడుతూ డా.పెరుమాళ్ళు గొప్ప పేరున్న డాక్టర్ పెరుమాళ్ళు అని, హాస్పిటల్ కి వెళ్లిన వారికి మంచి వైద్య సేవలు అందించి, చాలామందికి పునర్జన్మ అందించిన మంచి వైద్య నిపుణులు డా.పెరుమాళ్ళు అని అన్నారు. మన ఏరియాలో చాలా మందికి అత్యున్నతమైన వైద్య సేవలు అందించిన వ్యక్తి అని, ఆయన సేవలు మరువలేనివని, అటువంటి డాక్టర్ ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా మా అమ్మాయికి 25 సంవత్సరాల క్రితం న్యూరో సేవలు అందించి మంచి వైద్యం చేశారని, అందుకని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని గంటా కృష్ణ తెలిపారు. అంతటి మహోన్నత డాక్టర్ కుటుంబ సమేతంగా మన ఏరియాకి రావడం మన అదృష్టం అన్నారు. డా.పెరుమాళ్ళు కుటుంబ సభ్యులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పట్టిసం నిధికి వచ్చిన వారిలో ఉన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బడే నాయబ్ రసూల్, గూడంశెట్టి రవికుమార్





సి ఎస్ పురం,పెన్ పవర్ అక్టోబర్ 19
మండలంలోని కోవిలం పాడు గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్ర పూర్, మహారాష్ట్ర) మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. అంధకారాన్ని తొలగించి వెలుగుల పండుగగా ప్రసిద్ధి చెందిన దీపావళి సందర్భంగా ప్రజలు స్నేహభావంతో, సామరస్యంతో పండుగను జరుపుకోవాలని, చెడు అనే చీకటిని తొలగించుకొని మంచి అనే దీపావళి వెలుగును నింపుకొని మీ జీవితాలను దీపాల వెలుగులతో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

## రాంబాబును మర్యాద పూర్వకంగా కలిసిన మహబూబ్ బాషా, వెంకటరమణ



మార్కాపురం టౌన్ పెన్ పవర్ అక్టోబర్ 19
మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్నా రాంబాబుని టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, టౌన్ వాలంటరీ వింగ్ రాచకొండ వెంకట రమణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవులు తమలో మరింత బాధ్యతలు పెంచాయని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. వైయస్సార్ సిపి కార్యక్రమములు ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు విఫలమయ్యాయని తెలిపారు. ఏప్పుడు ఎన్నికలు జరుగుతాయా జగన్ ను ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రజలకు ఎదురుచూస్తున్నారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ గౌస్ మొహిద్దిన్, 18 బ్లాక్ ఇంచార్జ్ సయ్యద్ గఫూర్, టౌన్ సోషల్ మీడియా షేక్ మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపాడులో ఘనంగా స్వదేశీ దీపావళి



పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 19
మండలంలోని కంబాలపాడు గ్రామంలో గల అంకాలమ్మ దేవస్థానంలో ఆదివారం నాడు నరక చతుర్థి సందర్భంగా సంపూర్ణ స్వదేశీ దీపావళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి లు మాట్లాడుతూ దీపావళి పండగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం భక్తులకు స్వదేశీ మట్టి దీపం ప్రమిదలను అందజేశారు. అలాగే నరకాసుర బొమ్మను కాల్చి, బాణసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, తెలుగుదేశం నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, ఎన్ దిబ్బారెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, జి శ్రీనివాసులు, కే రవికుమార్, మేడ మోహన్, వి శిరీష, కే లక్ష్మీ కుమారి, మద్దుల లక్ష్మీ కుమారి, యుద్ధం మహేష్, కే విజయభాస్కర్ రెడ్డి, జి భార్గవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణస్వామికి పంచగవ్యములతో పంచామృత అభిషేకం

## వైభవంగా గోపూజ మహా నివేదన







సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 19
జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం పంచగవ్యములతో పంచామృత అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు పర్యవేక్షణలో వేద పండితులు మంకాల ప్రసాద్ శర్మ పంచగవ్య పంచామృతాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు స్వామివారి మూలవిరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలు అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొందారు అనంతరం అర్చకులు మహానివేదన, గోపూజ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతిక రమైన రోజు కావడంతో ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకులు వేదమంత్రాలతో నడుమ భజంత్రీల మేళతాళాల నడ గోశాలలో గోపూజ కార్యక్రమం, ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. ఆలయ గర్భగృహం ముందు గంటల నాదం, భక్తుల హారతుల కాంతులతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది ఈ సందర్భంగా ఆలయఅర్చకులు వేదమంత్రాలు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, ముడిమాల నారాయణరెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం మండల కమిటీ ఎన్నిక





సి యస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 19
మండల తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకుని ప్రకటించారు. మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులుగా కూటగుళ్ల మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్, రహమాన్ , షేక్ బాషా,ప్రధాన కార్యదర్శిగా షేక్ నాయబ్ రసూల్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ ఖలీల్ ,షేక్ మన్సూర్ ,షేక్ ఖ లీం కార్యదర్శిగా షేక్ రఫీ, మహబూబ్ వలీ ,షేక్ నాగుర్ వలి,అలాగే పట్టణ టిడిపి అధ్యక్షునిగా బండారు వెంకటాద్రి, ఉపాధ్యక్షుడిగా మన్నేపల్లి మహేంద్ర పట్టణ ప్రధాన కార్యదర్శిగా రేనాటి వెంకటేశ్వర్లు (ఆర్వి) కార్య నిర్వహణ కార్యదర్శులుగా తోట మురళి ,శ్రీరాములు, నాయుడు నారాయణ, కార్యదర్శులుగా గొరిగే బాబు రావు ఉద్ది వెంకటరమణ, బొబ్బూరి వెంకటేశ్వర్లు, కోనంగి శ్రీరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు పదవులు రావడానికి సహకరించిన శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి కి అలాగే మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ కు మండల నాయకులకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతనానికి కలిసికట్టుగా కృషి చేస్తామని త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయదుంబి మోగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య , క్లస్టర్ సభ్యులు కోనంగి వెంకట కొండయ్య, కృష్ణమరాజు పాములపాటి నరసయ్య హరాన్ కాజా బలబద్ర రవి, ఏం సి డైరెక్టర్ వెంకటేష్ తదితరులు సత్కరించి అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక













పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 19
పుల్లల చెరువు మండలం జర్నలిస్టుల యూనియన్ ఎన్నికలు ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్లో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలకు సీనియర్ పాత్రికేయులు వెంకోబరావు. బంకా శ్రీనివాస్ రావు,గురునాథం,సమక్షంలో నిర్వహిచబడ్డాయి. అదేవిదంగా మండలంలోని పత్రికా ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, ఏకగ్రీవంగా కొత్త నిర్వాహక యూనియన్ అధ్యక్షుడుగా ఆరేవుల యేసోబు,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిదంగా గౌరవ అధ్యక్షులుగా కాసులనాటి పురుషోత్తం.ప్రధాన కార్యదర్శిగా, లెక్కల అనీల్‌కుమార్ ని ,ట్రెజరర్‌గా సభ్యులు కుడుముల సుందరరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభను ఉద్దేశించి కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ఆరేవుల యేసోబు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, గౌరవం యూనియన్ మరింత చురుకుగా పనిచేస్తుంది. సామాజిక సమస్యలను వెలుగులోకి తేవడంలో మీడియా పాత్ర అత్యంత ప్రధానమైందని అన్నారు. ప్రతి సభ్యుడు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రధాన కార్యదర్శి లెక్కల అనీల్‌కుమార్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరించి, యువ జర్నలిస్టులకు మార్గదర్శక శిక్షణా శిబిరాలు నిర్వహించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు.గౌరవ అధ్యక్షుడు కాశులనాటి పురుషోత్తం మాట్లాడుతూ పుల్లల చెరువు జర్నలిస్టుల యూనియన్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రాంతీయ వార్తా విలువను పెంచే విధంగా విశేష సేవలందిస్తోంది. కొత్త బృందం కూడా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను అన్నారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివరగా ఎన్నికైన సభ్యులకు పూలమాలలు వేసి సత్కరించారు.ఈకార్యక్రమలో జర్నలిష్టులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి దీపావళి శుభాకాంక్షలు



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 19
రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తున్నారని,ఈ దీపావళి విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరిసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నాను. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని, ఒక్కొక్క దీపం వెలిగిస్తూ చీకట్లను పారద్రోలినట్లుగా ఒక్కొక్క మార్పు సాధించుకుంటూ బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుందామని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ,తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

## ముఖ్యమంత్రికి ఏపీజిఈఏ కృతజ్ఞతలు

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు అక్టోబర్ 19
ప్రభుత్వ ఉద్యోగులకు డి. ఏ. 3.64 శాతం ప్రకటించినందుకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశంజిల్లా తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజిఈఏ) ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో ఉద్యోగుల అనేక సమస్యలు పరిష్కరించడానికి సానుకూలం వ్యక్తం చేయడం ఉద్యోగులకు శుభ పరిణామం అని తెలియచేశారు. జిల్లా కార్యదర్శి పి. వరకుమార్, ఒంగోలు టౌన్ అధ్యక్షుడు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షుడు సురేష్, మహిళా వింగ్ జిల్లా చైర్మెన్ డాక్టర్ కాట్రగడ్డ రజిత మానస, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మసూద్ అలీ, ట్రెజరర్ రంగారెడ్డి, తదితర సంఘం నాయకులు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## సోమవారం మీకోసం రద్దు - జిల్లా కలెక్టర్




కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 19
దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజైనందున ఈనెల తేది.20 సోమవారం నాడు ఒంగోలు పిజిఆర్ఎస్ హాల్లో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్రంథాలయంలో ఆటల పోటీలు, విజేతలకు బహుమతులు




గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 19
శాఖా గ్రంథాలయ ఆధ్వ ర్యంలో ప్రతి ఆదివారంనాడు చద వడం మాకిష్టం అనే కార్య క్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు ఇందులో లో భాగంగా ప్రతి ఆదివారం నాడు గ్రంథాలయంకు వచ్చే బాల,బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి దాతల సహకారంతో బహుమతులు అందజేస్తున్నారు. ఆదివారం నాడు బాలురకు బకెట్లో బంతి విసురుట. బాలికలకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించగా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన బాల బాలికలకు కోలాటం మాస్టారు యం శ్రీనివాసులు బహు మతులు పంపిణీ చేశారు. బాలికలు విభాగం అభినయ శ్రీ ,భవ్య, భార్గవిలు బాలుర విభాగం వరున్ , సుహిత్, ప్రచేతన్ విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్య క్రమంలో గ్రంథ పాలకు రాలు ఎన్.ప్ర సన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్య క్షులు బి. రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి కిషోర్ కార్యదర్శి ఎస్ డి.ఫరూఖ్ విశ్రాంత పంచాయితీ సెక్రటరీ డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు -ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 19
నియోజకవర్గ; ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోకరెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు , చీకటిని ప్రారద్రోలి వెలుగులు అందించే దీపావళి. కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళియని. పండగ,ప్రతి లోగిలిలో దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాలలో ఉజ్వల వెలుగులు వుండాలని; ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే అశోకరెడ్డి.

# వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా చెదుల్ల వెంకట రమణారెడ్డి





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 19**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా కొమరోలు పట్టణానికి చెందిన చెదుళ్ళ వెంకట రమణారెడ్డిని నియమిస్తూ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. చెదుళ్ళ వెంకటరమణారెడ్డి వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా చేరి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, సూచనలు సలహాల మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు .ఎన్ని అవాంతరాలు, ఉడుదుడుకులు ఎదురైనప్పటికీ వాటిని అధిగమిస్తూ పార్టీ సేవయే పరమావధిగా భావించి పార్టీ అభివృద్ధికి ,కార్యకర్తల అభ్యున్నతికి కృషి చేస్తూ వచ్చారు. ఆ మేరకు రమణారెడ్డిని గతంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు. అంతేకాక మరొక పర్యాయం జిల్లా యూత్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా అవకాశం పొందారు. పదవుల కంటే పార్టీ అభివృద్ధే లక్ష్యంగా, పరమావధిగా భావించి కృషి చేస్తూ వచ్చారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రమణారెడ్డి చేసిన కృషి అభినందనీయం .కాగా వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ప్రకాశం జిల్లా స్థాయిలో వివిధ విభాగాలకు పార్టీ నేతలకు పదవులను కల్పించింది. అందులో భాగంగా కొమరోలు పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు చెదుళ్ళ రమణారెడ్డిని ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రమణారెడ్డికి ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, మండల కన్వీనర్ మేరీగా రవికుమార్ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని ,తిరుపతి రాజు ,జాజం వెంకటరమణ,,సారే సుజాత, గిద్దలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ విభాగము అధ్యక్షులు బంగారు విశ్వరూపం ,మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ షేక్ ఖాసిం సాహెబ్ ,మండల వైసీపీ నాయకులు వీరం రెడ్డి మోహన్ రెడ్డి , సారే జనార్దన్ నాయుడు, గోల్కొండ అబ్దుల్ సుభాన్, గుడిపాటి ప్రసాద్, ఉలాపు రామచంద్రుడు, సర్పంచులు దండు శశికళ ,షేక్ హటేల్ పీరా, వైజా నారాయణరెడ్డి, గుడిపాటి ప్రదీప్, రమణమ్మ,బొమ్మిని రంగమ్మ, బంగారు రత్నాలు, సారే రమణమ్మ, కాశమ్మ ,జయరామిరెడ్డి, కొమరోలు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గోల్కొండ బ్రదర్స్ హర్షం వ్యక్తం చేస్తూ రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా రమణారెడ్డి రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఆ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ తాను ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రమశిక్షణ గల సైనికునిగా పనిచేస్తూ వస్తున్నానని ,తనకు పదవుల కంటే పార్టీ అభివృద్ధే ముఖ్యమని, రాబోయే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా చేసుకొని కృషి చేస్తానని ఆయన పేర్కొంటూ, తనకు జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ,కేంద్ర కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకుఎమ్మెల్యే తాటిపర్తి దీపావళి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 19**

రాష్ట్రంలో నయవంచక కూటమి నరకసురాల పాలన అంతమై, సంక్షేమ పథకాల సృష్టికర్త జగనన్న పాలన రావాలని, దీపావళి పండుగ వేళ నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రంలో నరకాసురుల పాలన వచ్చిందని, ప్రజలు ఎన్నో కష్ట, నష్టాలకు గురవుతున్నారని, చీకట్లను చీల్చుకుంటూ వెలుగులు పంచే జగన్నాధ రధచక్రాలు వస్తున్నాయని,మహిళమా తల్లులు సత్యభామ స్ఫూర్తితో మోసపురితా కూటమి ప్రభుత్వం పై విల్లు ఎక్కుపెట్టాలన్నారు. సంక్షేమ పథకాల పండుగను అందించిన జగనన్న పాలనకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. దీపావళి పండుగను సాంప్రదాయకంగా, సంతోషంగా జరుపుకోవాలని,పర్యావరణ పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రజలందరికి, వైస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు అయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మేక ప్రాణం కాపాడిన 1962 అత్యవసర వైద్యసేవలు






**సి ఎస్ పురం,పెన్ పవర్ అక్టోబర్ 19**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ఘటనలో 1962 అత్యవసర పశువైద్య సేవలు మరోసారి తమ అప్రమత్తతను చాటాయి. గ్రామానికి చెందిన రైతు చందలూరి కాశయ్య తన మేక ఈనడం లేదని 1962 హెల్ప్ లైను కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన 1962 సంచార పశువైద్య వాహనం డాక్టర్ పి. జయ వెంకట సాయి సిబ్బందితో కలిసి వైద్య వాహనంలో గ్రామానికి చేరుకున్నారు.తక్షణం చికిత్స అందించి ఈనలేక ఇబ్బంది పడుతున్న మేకకు శస్త్రచికిత్స చేసి, సురక్షితంగా మేక పిల్లను బయటకు తీసి ప్రాణాలను కాపాడారు. గ్రామస్తులు ఈ సందర్భంలో 1962 సేవలపై ఆనందం వ్యక్తం చేస్తూ, తక్షణ స్పందనకు డాక్టర్ సాయి బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ జయ వెంకట సాయి మాట్లాడుతూ గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా 1962కు కాల్ చేస్తే మేము వెంటనే స్పందించి వైద్య సేవలు అందిస్తాం. పశు ఆరోగ్య రక్షణలో ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు అప్రోజ్, భువనగిరి శివ నారాయణ, నరేంద్ర పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు ఊరట

### - ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 19**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో జీఎస్టీ భారాలు తగ్గింపు నిర్ణయంతో దేశ ప్రజలకు భారీ ఊరట లభించిందని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక దారపనేని క్యాంపు కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు సూపర్ జీఎస్టీతో వస్తువుల ధరలు తగ్గి పేద, మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ ఆదా అయిందని, ప్రతి వస్తువుకు 5% నుంచి 10% వరకు జీఎస్టీ భారం తగ్గడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి దసర, దీపావళి పండుగలు సందర్భంగా పండుగలను ఆనంద, వాతావరణంలో చేసుకొనుటకు వీలు కల్పించాలని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బైరెడ్డి, దారపనేని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు ప్రభుత్వం ప్రతి సూపర్ సిక్స్ ని అమలు పరుస్తుందని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. ఈసమావేశంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, కౌలూరి ఖాజా రహంతుల్లా, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం





**వలేటివారిపాలెం, పెన్ పవర్ అక్టోబర్ 19**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం స్థానిక వలేటివారిపాలెంలో ఆదివారం జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతరావు తెలిపారు. ముందుగా గ్రామం లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు శివరామిరెడ్డి, గుత్తా గోపి, జిల్లా ఇరుపని అంజయ్య, పొట్టేళ్ల అంజయ్య,ఎంపిటిసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర , దామా రమేష్, గౌడ పేరు కొండయ్య, జడ ముత్తయ్య, మన్నేపల్లి నరేష్, కొంక మాధవరావు, పేయ్యల ఆంజనేయులు, గాలం నాగేశ్వరరావు,వట్టికాళ్ల మాధవ, చెన్నిబోయిన శ్రీను, మార్తాల ఓబుల్ రెడ్డి, గౌడ పేరు దాస్, గౌడ పేరు రమేష్, గౌడ పేరు యాకోబు, చెరుకూరి నరసమ్మ, పాడిబండ్ల యేసు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి జీవితాల్లో నూతన కాంతులు నింపాలి

### - ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 19**

చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని, చీకట్లను చెరిపేసే ఈ దీపావళి అందరి జీవితాల్లో నూతన వెలుగులు, శాంతి, సంతోషాలు, అభివృద్ధి నింపాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు. అదే సమయంలో, లైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సూచనలు నాణ్యమైన, కాలుష్యరహిత టపాసులు కాల్చాలి. పిల్లలు టాపాసులు కాల్చేటప్పుడు తప్పకుండా పెద్దల పర్యవేక్షణ ఉండాలి. మతాబులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించరాదు. పటాకులను కాల్చేటప్పుడు వాటిని ముఖం, చేతులకు దూరంగా ఉండాలి. బాణాసంచా కాల్చే ప్రదేశం చుట్టూ నీరు, ఇసుక ఇతర అగ్నిమాపక సామాగ్రి అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పాత లేదా దెబ్బతిన్న/సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం. దయచేసి అలా చేయకండి. గాజు సీసాలు, రేకు డబ్బాల్లో బాణసంచా కాల్చడం వంటివి చేయరాదు. హాస్పిటల్ వద్ద బాణాసంచా కాల్చరాదు, ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చుకోవాలి. పటాకులు కాల్చే ప్రదేశంలో ఇంధనం, వాయు గ్యాస్ సిలిండర్లు ఉండకుండా చూసుకోవాలి. పటాకులు కాల్చిన తర్వాత వెంటనే నీటితో ఆర్పివేయాలి. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లకు తెలియ చేయాలని సూచించారు.

## పాకల బీచ్‌కు ప్రత్యేక ఆర్టీసి సర్వీస్ ప్రారంభం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు అక్టోబర్ 19**

జిల్లాలోని పర్యాటక తీరప్రాంతంమైన పాకల బీచ్ కు ఆర్టీసీ ప్రకాశం రీజియన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను ఆదివారం ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఆర్టీసి బస్ స్టాండ్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాకల బీచ్ బస్సును ఒంగోలు డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు తో కలసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒంగోలు,పొదిలి, మార్కాపురం ప్రాంతాలను నుంచి పాకల బీచ్ కు ప్రత్యేక బస్సులు నడపటం జరుగుతుందని అన్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటలకు వరకు ప్రతి గంటకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. యాంత్రిక జీవితంలో అనేక ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తీర ప్రాంతం ఆహ్లాదకరంగా ఉంటుందని నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

### - బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు అక్టోబర్ 19**



దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రకాశం జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటేనే చీకటిపై వెలుగు,చెడుపై మంచి,అజ్ఞానం పై జ్ఞానం, దుష్టశక్తుల పై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు,సంపదలు, సౌభాగ్యాలు,విజయాలు కలగాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## పొదిలిలో బాణసంచా దుకాణాలను పరిశీలించిన అధికారులు






**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 19**

పొదిలిలో దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసిన బాణాసంచా విక్రయ దుకాణాలను ఆదివారం నాడు అధికారులు పరిశీలించారు. స్థానిక విశ్వనాధపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాపులను పరిశీలించిన అధికారులు విక్రయదారులకు అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ప్రభుత్వా నియమ నిబంధనల మేరకు విక్రయాలు జరపాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. బాణసంచా విక్రయ దుకాణాలను పరిశీలించిన వారిలో మండల తహసిల్దార్ ఎంపీ కృష్ణారెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన తదితరులు ఉన్నారు.

# పాస్ పోర్టు తడిచింది.. ఎఫ్-1 వీసా చెదిరింది..




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఓ భారతీయ విద్యార్థికి ఊహించని సమస్య ఎదురైంది. ఓ చిన్న ప్రమాదం కారణంగా అతని పాస్‌పోర్ట్ తడవడంతో , దానిపై ఉన్న అత్యంత ముఖ్యమైన ఎఫ్-1 (F-1) విద్యార్థి వీసా స్టాంప్‌లోని అక్షరాలు చెదిరిపోయాయి. దీంతో ఆ విద్యార్థి ప్రస్తుతం అమెరికాలో ఉండిపోయి, కొత్త వీసా కోసం భారత్‌కు తిరిగి వెళ్లాలా వద్దా అనే గందరగోళంలో పడ్డాడు.తాజాగా Redditµ ద్వారా తన అనుభవాన్ని పంచుకున్న ఈ విద్యార్థి, వీసా బయటికి చూడటానికి బాగానే ఉన్నట్టు కనిపించినా, ఎయిర్‌పోర్టుల్లో ఉపయోగించే స్కానర్‌లు మాత్రం దాన్ని గుర్తించలేకపోతున్నాయని తెలిపాడు. భారత్ నుండి అమెరికాకు తిరిగి ప్రయాణించే సమయంలో విమాన సిబ్బంది వీసా వివరాలను చెక్ చేయలేకపోయారని, ఇది పెద్ద గందరగోళానికి దారితీసిందని వివరించాడు.

**అమెరికాలో లీగల్ స్టేటస్ సురక్షితమే**

శుభవార్త ఏంటంటే, వీసా ముద్ర చెదిరిపోయినప్పటికీ, విద్యార్థి అమెరికాలో ఉన్నంత కాలం అతని చట్టపరమైన స్థితి సురక్షితంగానే ఉంటుంది. ఎందుకంటే, ఇమ్మిగ్రేషన్ రికార్డులు అన్నీ ఎలక్ట్రానిక్‌గా భద్రపరచబడి ఉంటాయి. కానీ, ఇక్కడే అసలు సమస్య ఉంది.

అమెరికా దేశం బయటికి వెళ్లి, తిరిగి దేశంలోకి ప్రవేశించాలంటే మాత్రం పాస్‌పోర్ట్‌పై ఉన్న ఫిజికల్ వీసా స్టాంప్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే స్థితిలో ఉండాలి.

**అమెరికాలో వీసా రీప్లేస్‌మెంట్ ఉండదు**

అమెరికా వీసా నిబంధనల ప్రకారం, ఎఫ్-1 వీసా స్టాంప్‌ను అమెరికాలో ఉండగా తిరిగి ముద్రించుకునే (replacement or re-stamping) అవకాశం లేదు. దీని కోసం ఆ విద్యార్థి తప్పనిసరిగా భారత్‌కు తిరిగి వెళ్లి అప్లై చేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం అమెరికా కాన్సులేట్‌లలో వీసా ఇంటర్వ్యూల కోసం ఎక్కువ వేచి ఉండే సమయం ఉంది. పైగా ఇంటర్వ్యూ వేవర్ సదుపాయం తాత్కాలికంగా నిలిచిపోవడంతో మళ్లీ కొత్తగా అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి వస్తోంది.

**గ్రాడ్యుయేషన్ వేళ ఆందోళన**

ఈ విద్యార్థికి మరో రెండు నెలల్లోనే గ్రాడ్యుయేషన్ పూర్తి కానుంది. ఆ తర్వాత అతను తన ఎఫ్-1 వీసా నుంచి OPT (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ) దశకు మారాలి.ఇలాంటి కీలక సమయంలో ప్రయాణం చేయడం అనేది చాలా ప్రమాదకరం అని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీసా స్పష్టంగా ఉండే బాధ్యత పూర్తిగా వీసా హోల్డర్‌పైనే ఉంటుందని అమెరికా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుతం ఆ విద్యార్థి, తన కొత్త వీసా దరఖాస్తు ప్రక్రియ %ూా% లేదా ఉద్యోగ అవకాశాలపై ఎటువంటి ప్రభావం చూపకుండా ఉండేందుకు, భారత్‌కు తిరిగి వెళ్లేందుకు సరైన సమయం కోసం లెక్కలు వేసుకుంటున్నాడు.

## హాట్ టాపిక్... 'అమెరికాలోని భారతీయులందరినీ బహిష్కరించాలి'!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో చాలామందికి అమెరికా ఓ కీలక గమ్యస్థానం అనే చెప్పాలి! ఉన్నత చదువుల కోసమో, ఉజ్వల భవిష్యత్తు కోసమో ఉన్న ఊరిని, కన్నవారిని వదిలి చాలా మంది అగ్రరాజ్యం వైపు పయనమవుతూ ఉంటారు. ఈ విషయంలో కొంతమంది సక్సెస్ అవుతుంటే.. మరికొంతమంది నిరాశ చెందుతుంటారు. మరోవైపు అమెరికా ఆర్థిక ప్రగతిలో, అభివృద్ధిలో భారతీయుల పాత్రం కీలకం అనే మాటలూ వినిపిస్తుంటాయి.పైగా ప్రపంచం మొత్తం ఓ కుగ్రామంగా మారిపోయినా ఈ రోజుల్లో అనేక దేశాల వారు మరో దేశానికి వెళ్లి ఉద్యోగాలు, వ్యాపారాలు చేయడం.. మరికొంతమంది అక్కడే స్థిరపడిపోవడం జరుగుతుందనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికాకు %-% భారత్ కు ఉన్న సంబంధం ప్రత్యేకం అనే చెప్పాలి. ఈ సమయలో అమెరికాలో ఉన్న భారతీయులపై ఓ రాజకీయ నాయకుడు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది.అవును... అమెరికాలో ఉన్న భారతీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ ఆ దేశానికి చెందిన రాజకీయ నాయకుడు చాండ్లర్ లాంగేవిన్ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. ఇలా యూఎస్ లో ఉన్న ప్రతి భారతీయుడిని తక్షణమే బహిష్కరించాలంటూ ఆయన పెట్టిన పోస్టులుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో పామ్ బే నగర కౌన్సిల్ ఆయనపై చర్యలు తీసుకుంది. అసలేం జరిగిందనేది ఇప్పుడు చూద్దామ్... !వివరాల్లోకి వెళ్తే... ఓ భారతీయ ట్రక్ డ్రైవర్ చేసిన ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందనే విషయాన్ని ప్రస్థావిస్తూ... 'అమెరికాలోని భారతీయులందరినీ వెంటనే బహిష్కరించాలి' అని ఫ్లోరిడాలోని పామ్ బే సిటీ కౌన్సిల్ కు చెందిన యూఎస్ కన్జర్వేటివ్ నాయకుడు చాండ్లర్ లాంగేవిన్ రాసుకొచ్చారు. ఇదే సమయంలో... అమెరికా గురించి పట్టించుకునేందుకు ఒక్క భారతీయుడు కూడా లేరని అన్నారు.ఇదే క్రమంలో... భారతీయులు మనల్ని ఆర్థికంగా దోపిడి చేస్తున్నారని.. భారత్ ను, ఆ దేశ ప్రజలను ప్రోత్సహించేందుకే వారు ఇక్కడ ఉన్నారని.. అమెరికన్ల కోసం మాత్రమే ఈ దేశం అని ఆయన మరో పోస్టులో వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగని ఆయన... ఈ రోజు తన పుట్టినరోజని.. ప్రతి భారతీయుడి వీసాను రద్దు చేసి వారిని ఇక్కడి నుంచి బహిష్కరించాలని.. ఇదే తన కోరిక అంటూ ఓ పోస్ట్ పెట్టి, దానికి ట్రంప్ ను ట్యాగ్ చేశారు.ఈ వ్యాఖ్యలను పామ్ బే మేయర్ మదీనా తీవ్రంగా తప్పుబట్టారు. ఇతరులను కించపరిచేలా, విలువలు తగ్గించేలా మన మాటలు ఉండకూడదని, అలాంటి వారికి ఇక్కడ చోటులేదని ఘాటుగా బదులిచ్చారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో నగర కౌన్సిల్ కు ఫిర్యాదులు అందాయి. దీంతో కౌన్సిల్ లాంగేవిన్ పై చర్యలు తీసుకుంది. ఇక నుంచి ఆయన ఏదైనా అజెండాను ప్రవేశపెట్టాలనుకుంటే ముందే ఏకాభిప్రాయం పొందాల్సి ఉంటుందని సూచించింది.ఇలా అతని నోరు మూయించడం కూడా చర్చనీయాంశంగా మారిన వేళ... ఈ చర్యలను లాంగేవిన్ తీవ్రంగా ఖండిచడంతో పాటు, కౌన్సిల్ తీర్మానం తన వాక్ స్వేచ్ఛ హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.

# 'NRI కాదు MRI'... పవన్ 15 ఏళ్ల ఆకాంక్షపై లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్.. సిడ్నీలో ప్రవాసాంధ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక విషయాలను ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... చంద్రబాబు అరెస్ట్, ఏపీకి గూగుల్, పవన్ 15ఏళ్ల కూటమి కోరిక మొదలైన విషయాలతో పాటు ఎన్నారైలకు కొత్త పేరు పెట్టారు నారా లోకేష్.అవును... ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేష్.. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారని.. తెలుగు వాళ్ళు లేని దేశమే లేదని.. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్ అని అన్నారు.

**తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు!:**

ఈ సందర్భంగా... తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేసింది చంద్రబాబునాయుడు అని చెప్పిన లోకేష్.. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారని తెలిపారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా.. ఫ్లైఓవర్లు కడితే అభివృద్ధి జరిగినట్లా.. ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుంది.. అని ఆనాడు ఎగతాళి చేసినవారి నోటి నుంచి నేడు మాట రావడం లేదని అన్నారు.

అలాంటి చంద్రబాబుని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు మీరంతా ఎంతో బాధపడ్డారని.. ఆస్ట్రేలియాలోని ప్రతి సిటీలో మీరు నిరసన కార్యక్రమాలు చేశారని.. మా కుటుంబానికి



అండగా నిలబడ్డారని లోకేష్ అన్నారు. ఆ రోజు హైదరాబాద్ లో 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారని.. అప్పుడే ప్రజలకు సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందాలని సంకల్పించానని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం వల్లే రాష్ట్రానికి గూగుల్!**

ఇదే సమయంలో... కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నామని చెప్పిన లోకేష్... వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారమని తెలిపారు.

**పవన్ కల్యాణ్ 15 ఏళ్ల కోరికపై స్పందిస్తూ..!:**

తాజాగా ఇటీవల ప్రధాన మంత్రి కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సభలో ప్రసంగించిన పవన్... ఇబ్బందులున్నా, ఏమున్నా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షిచిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని లోకేష్ ప్రస్థావించారు.ఇందులోభాగంగా... సోదర సమానుడైన పవనన్న ఒక క్లారిటీతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారని.. పొత్తు ఉన్నప్పుడు చిన్న, చిన్న సమస్యలు ఉంటాయని.. వచ్చే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా ఏపీని ముందుకు తీసుకెళ్దామని పదేపదే చెబుతున్నారని అన్నారు. అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రం నెం.1గా ఉండాలనేదే ఏకైక అజెండాతోనే ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**ఎన్నారై లు ఎమ్మారైలు!:**

ఈ సందర్భంగా... 'అందరూ మిమ్మల్ని ఎన్నారైలు (నాన్ రెసిడెంట్ ఇండియన్స్) అంటారు.. కానీ, నేను మాత్రం మిమ్మల్ని ఎమ్మారై లు అంటాను.. ఎమ్మారై లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్.. సముద్రాలు దాటినా సొంత ఊరు, సొంత రాష్ట్రం అంటే మీకు ప్రేమ" అని చెప్పిన లోకేష్... మీరు మీ కంపెనీల్లో బ్రాండ్ అంబాసిడర్స్ కావాలని అక్కడున్న తెలుగువారిని కోరారు.

# భారత్ 'దోస్త్' కు వెన్నుపోటు పొడిచిన ఫలితం అనుభవిస్తున్న టర్కీ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ %-% పాక్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగిన సమయంలో.. ఉగ్రవాదులు చేసిన పనిని ప్రపంచ దేశాలు ఖండించాయి. ఉగ్రవాదాన్ని అంతం చేసే విషయంలో భారత్ కు తమ మద్దతును ప్రకటించాయి. అలాంటి పరిస్థితుల నేపథ్యంలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో భారత సహాయం పొందిన ఓ దేశం మాత్రం పాక్ కు సహకరించింది. తాజాగా ఆ ప్రతిఫలం అనుభవించిన విషయం తెరపైకి వచ్చింది.అవును... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వేళ టర్కీ, అజర్ బైజన్ దేశాలు పాకిస్థాన్ కు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో.. ఆ దేశాల పర్యాటక రంగంపై గట్టిగా ప్రతికూల ప్రభావం పడింది. ఇందులో భాగంగా... భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్లే పర్యటకుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన తాజా గణాంకాలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

వివరాల్లోకి వెళ్తే... కొన్నేళ్ల నుంచి అటు టర్కీ, ఇటు అజర్ బైజన్ దేశాలు భారత్ లో భారీ ప్రచారం చేసి పర్యటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాయి. దీంతో పెద్ద సంఖ్యలో భారతీయులు అక్కడికి వెళ్లడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆ దేశాల ప్రభుత్వ టూరిజం బోర్డులు భారత మార్కెట్ ను కీలకంగా గుర్తించాయి. ఈ క్రమంలో... ఈ క్రమంలో పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.

ఆ కీలక సమయంలో టర్కీ, అజర్ బైజన్ లు బహిరంగంగానే పాకిస్థాన్ కు మద్దతు తెలిపాయి. దీంతో.. మే నెల నుంచే ఈ రెండు దేశాలకు బుకింగ్స్ ను పర్యటకులు రద్దు చేసుకున్నారు. ఈ సమయంలో... భారత్ కు చెందిన ట్రావెల్ సర్వీస్ ప్రొవైడర్లు కూడా ఈ దేశాలకు బుకింగ్స్ ను నిలిపేసి నిరసన వ్యక్తం చేశారు. అవసరమైతేనే ఆ దేశాలకు ప్రయాణం చేయాలని పర్యటకులకు బుక్కింగ్ సంస్థలు సూచనలు కూడా చేశాయి.దీంతో... అప్పటి వరకూ అజర్ బైజన్ కు వెళ్లే భారతీయుల సంఖ్య ఏటా 33 శాతం వృద్ధి చెందుతూ రాగా.. మే నెల తర్వాత తర్వాత నాలుగు నెలల్లో ఒక్కసారిగా 56




శాతం పతనమైంది. సాధారణంగా ఆ నాలుగు నెలల్లో లక్ష వరకు ఉండాల్సిన పర్యటకుల సంఖ్య 44 వేలకు పడిపోయింది. ఆపరేషన్ సిందూర్ కు ముందు నాలుగు నెలల్లో ఆ దేశానికి 81 వేల మంది భారతీయులు వెళ్లారు.

ఇక టర్కీ విషయానికొస్తే... మే నుంచి ఆగస్టు వరకు టర్కీకి వెళ్లే భారతీయుల సంఖ్య మూడో వంతు తగ్గింది. ఈ సీజన్ లో గతేడాది 1.36లక్షల మంది ఆ దేశాన్ని సందర్శించగా.. ఈ సారి ఆ సంఖ్య 90,400కు పరిమితమైంది. ముందు ముందు ఈ ప్రభావం మరింతగా ఉండొచ్చని అంటున్నారు.

**'దోస్తే' మేలు మరిచిన టర్కీ!:**

2023 ఫిబ్రవరి 6న భూకంపవల్ల సిరియాతో పాటు టర్కీ అతలాకుతలం అయ్యింది. ఈ సమయంలో ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ముందుగా భారత్ స్పందించింది. టర్కీకి ఆపన్న హస్తం అందించింది. ఆ సమయంలో టర్కీకి భారత ప్రధాని మోడీ సంఘీభావం తెలిపారు. టర్కీ ప్రజలకు భారత్ మద్దతుగా నిలుస్తుందని చెబుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.అనంతరం... టర్కీకి సహాయం చేయడానికి భారత్ "ఆపరేషన్ దోస్త్"ను ప్రారంభించింది. ఈ సమయంలో... టర్కీకి తక్షణం సహాయ చర్యలు ఏమి అందించాలనే విషయాన్ని నిర్ణయించడానికి ప్రధాని మోడీ సంబంధిత శాఖలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో 8,45,590 డాలర్ల సహాయ సామాగ్రిని పంపించారు.ఈ సందర్భంగా స్పందించిన టర్కీ రాయబారి ఫిరత్ సునేల్... భారత్ కు కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో నిలబడిన స్నేహితుడే నిజంగా స్నేహితుడని చెప్పుకొచ్చాడు. ఢిల్లీకి ధన్యవాదాలు తెలిపారు. కట్ చేస్తే... ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ కు మద్దతు తెలిపి భారత్ కు వెన్నుపోటు పొడిచే పనికి పూనుకుంది. ఇప్పుడు అనుభవిస్తుంది!

## కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో సినిమా ట్విస్టు.. నిందితుడు అరెస్టుపై భిన్న కథనాలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో సంచలనం సృష్టించిన నిజామాబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో ట్విస్టు చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం కానిస్టేబుల్ హత్యకు గురికాగా, నిందితుడు రియాజ్ ను అరెస్టు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. సుమారు 8 ప్రత్యేక పోలీసు బృందాలు పెద్ద ఎత్తున గాలింపు చేపట్టి ఆదివారం మధ్యాహ్నం నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే పోలీసుల నుంచి నిందితుడు తప్పించుకునే ప్రయత్నంలో ఎన్ కౌంటర్ జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. నిందితుడు రియాజ్ ప్రాణాలు కోల్పోయాడని కొందరు చెబుతుండగా, నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఆ కథనాలను ఖండించారు.కానిస్టేబుల్ ప్రమోద్ హత్య తర్వాత తప్పించుకుని పారిపోయిన నిందితుడు రియాజ్.. సారంగపూర్ అనే గ్రామ శివార్లలో ఓ పాడైపోయిన లారీ క్యాబిన్ లో తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందిందని, వెంటనే అతడిని పట్టుకుని వెళ్లేందుకు పోలీసులు వెళ్లగా, అక్కడ మరో కానిస్టేబుల్ పై నిందితుడు రియాజ్ దాడి చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే రియాజ్ ను ఎన్ కౌంటర్ చేశారని తొలుత ప్రచారం జరుగగా, అటువంటిదేమీ లేదని సీపీ సాయిచైతన్య స్పష్టం చేస్తున్నారు. అయితే రియాజ్ గాయపడ్డాడని, అతడిని ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారని మీడియా కథనాలు తెలియజేస్తున్నాయి.దీంతో నిజామాబాద్ పోలీసు కానిస్టేబుల్ హత్యోదంతంలో సినిమా ట్విస్టులు చోటుచేసుకుంటున్నట్లు చెబుతున్నారు. నిందితుడు రియాజుకు సుదీర్ఘ నేర చరిత్ర ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. గత మూడేళ్లలో సుమారు 40 కేసులు అతడిపై నమోదయ్యాయని సమాచారం. ఖరీదైన బైకులు, బుల్లెట్ దొంగతనాల్లో ఆరితేరిపోయిన నిందితుడు రియాజ్ నిజామాబాద్ వచ్చినట్లు తెలుసుకున్న కానిస్టేబుల్ రియాజ్ అతడిని పట్టుకునేందుకు వెళ్లగా, రియాజ్ తప్పించుకునే ప్రయత్నంలో కాలువలో దూకేశాడు. అయితే కానిస్టేబుల్ ప్రమోద్ తన మేనల్లుడు ఆకాశ్ తో కలిసి నిందితుడు రియాజ్ ను పట్టుకున్నాడు. ఆ వెంటనే ఎస్సై విఠల్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడకు చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు.

ఇక నిందితుడుని పోలీసుస్టేషన్ కి తరలించే క్రమంలో కానిస్టేబుల్ ప్రమోద్ ద్విచక్రవాహనంపై రియాజ్ ను మధ్యలో కూర్చొబెట్టుకుని వెళుతుండగా, మార్గమధ్యలో కత్తితో కానిస్టేబుల్ గుండెలో పొడిచి హతమార్చాడు. ఈ హత్య రాష్ట్రంలో సంచలనం సృష్టించగా, డీజీపీ శివధర్ రెడ్డి తీవ్రంగా పరిగణించారు. నిందితుడి అరెస్టుకు ఆదేశాలు జారీ చేశారు. కానిస్టేబుల్ పై దాడి చేసి అక్కడి నుంచి పరారైన రియాజ్ కోసం పోలీసులు 48 గంటలుగా తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ మధ్యాహ్నం అతడి ఆచూకీపై సమాచారం అందడంతో పట్టుకున్నారని అంటున్నారు. అయితే ఈ క్రమంలో అతడు గాయపడటం, ఆస్పత్రికి తరలించడం కలకలం సృష్టించింది. నిందితుడిపై పోలీసులు కాల్పులు జరిపారని తొలుత వార్తలు ప్రసారం కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే నిందితుడు ప్రాణాలతోనే ఉన్నాడని కమిషనర్ సాయిచైతన్య వెల్లడించారు. కానీ, నిందితుడు ఆస్పత్రిలో ఉండటంతో ఏం జరిగిందనే చర్చ జరుగుతోంది.

# కెప్టెన్‌గా తొలి వన్డేలోనే ఓటమి... స్పందించిన గిల్

- ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో భారత్ ఓటమి
- కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు నిరాశతో ఆరంభం
- వర్షం కారణంగా మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదింపు
- ఓడినా జట్టు పోరాట పటిమపై గిల్ ప్రశంసలు
- పవర్‌ప్లేలో వికెట్లు కోల్పోవడమే ఓటమికి కారణమన్న కెప్టెన్
- సిరీస్ సమం చేసేందుకు అడిలైడ్‌లో రెండో వన్డే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఓటమి పాలైనప్పటికీ, భారత జట్టు ప్రదర్శించిన పోరాట పటిమపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సంతృప్తి వ్యక్తం చేశాడు. వన్డే కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లోనే ఓటమి ఎదురైనా, జట్టులోని సానుకూల అంశాలను ప్రస్తావించాడు. ఓటమి నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్నామని, సిరీస్‌లో పుంజుకుంటామని ధీమా వ్యక్తం చేశాడు.ఆదివారం పెర్త్‌లో వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 130 పరుగుల స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్), జోష్ ఫిలిప్ (37), మాథ్యూ రెన్‌షా (21 నాటౌట్) రాణించడంతో 21.1 ఓవర్లలోనే 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ, "పవర్‌ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోతే మ్యాచ్‌లో ఎప్పుడూ వెనుకబడే ఉంటాం. మా విషయంలో అదే జరిగింది. అయితే 130 పరుగుల తక్కువ స్కోరును కాపాడుకుంటూ మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లగలిగాం. మా బౌలర్లు అద్భుతంగా పోరాడారు. ఈ విషయంలో మాకు చాలా సంతృప్తిగా ఉంది" అని వివరించాడు. ఈ ఓటమి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతామని తెలిపాడు.అలాగే, వర్షం పడుతున్నా స్టేడియానికి భారీ సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపిన అభిమానులకు గిల్ కృతజ్ఞతలు తెలిపాడు. అడిలైడ్‌లో జరిగే రెండో వన్డేలోనూ అభిమానులు ఇలాగే తమను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ సిరీస్‌ను సమం చేయాలంటే తదుపరి మ్యాచ్‌లో టాపార్డర్ బ్యాటర్లు రాణించడం కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే అక్టోబర్ 23న అడిలైడ్‌లో జరగనుంది.

# ట్రై సిరీస్ నుంచి తప్పుకున్న రషీద్ ఖాన్ సేన.. ఆఫ్ఘనిస్తాన్ స్థానంలో జింబాబ్వే



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ వైమానిక దాడి కారణంగా ఆఫ్ఘనిస్తాన్ ట్రై-సిరీస్ నుండి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఆఫ్ఘనిస్తాన్ తప్పుకున్న ఈ సిరీస్ యధావిధిగా జరగనుంది. ఆఫ్ఘనిస్తాన్ స్థానంలో జింబాబ్వే ఈ ట్రై సిరీస్ ఆడనుంది. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు శనివారం (అక్టోబర్ 18) కన్ఫర్మ్ చేసింది. టీ20 ఫార్మాట్ లో నవంబర్ 17 నుండి 29 వరకు జరగనున్న ఈ ట్రై సిరీస్ లో పాకిస్థాన్, శ్రీలంక, జింబాబ్వే ఆడనున్నాయి. "ఆఫ్ఘనిస్తాన్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి తమ అసమర్థతను వ్యక్తం చేసింది. నవంబర్ 17 నుండి 29 వరకు రావల్పిండి, లాహోర్ వేదికలుగా జరగనున్న ఈ సిరీస్ కు జింబాబ్వే క్రికెట్ అంగీకరించింది". అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. పాకిస్తాన్ ఏరియల్ స్ట్రైక్ లో ముగ్గురు లోకల్ క్రికెటర్లతో పాటు ఐదు మంది పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. బోర్డర్ లో పక్టిక ప్రావిన్స్ సమీపంలో జరిగిన ఈ దాడిలో కబీర్, సిగ్బతుల్లా, హరూన్ అనే క్రికెటర్లు షరానా లో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి వస్తుండగా దాడి జరిగింది. పాక్ దాడిపై పిరికిపంద చర్యగా ఆగ్రహించిన రషీద్ ఖాన్.. లేటెస్టుగా లాహోర్ ఖాలండర్స్ ను బయో నుంచి డిలీట్ చేయడం.. పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడనే రూమర్స్ కు కారణమయ్యింది. ఇప్పటికే ట్రై సిరీస్ ను రద్దు చేస్తున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అయితే సిరీస్ యదావిధిగా కొనసాగుతుందని పాక్ క్రికెట్ బోర్డు అనౌన్స్ చేసింది.ముగ్గురు ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరు దేశాల సైన్యాలు ఒకవైపు పోరాడుతుంటే.. ఇప్పుడు క్రికెట్ పైన కూడా యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. తమ దేశ ఆటగాళ్ల మృతిపై ఆఫ్ఘాన్ క్రికెటర్లు సీరియస్ గా ఉన్నారు. అయితే కెప్టెన్న రషీద్ ఖాన్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# తొలి వన్డేలో టీమిండియా ఓటమి... డీఎల్ఎస్ విధానంలో ఆసీస్ విన్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు 7 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం) భారత్‌పై ఘన విజయం సాధించింది. కంగారూ బౌలర్ల విజృంభణకు తోడు కెప్టెన్ మిచెల్ మార్ష్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో రాణించడంతో ఆసీస్ సునాయాసంగా గెలుపొందింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యంలో నిలిచింది.వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. ఆ జట్టు నిర్ణయం సరైనదేనని నిరూపిస్తూ పేసర్లు మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ ఆరంభం నుంచే భారత బ్యాటర్లపై విరుచుకుపడ్డారు. వారి ధాటికి రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లీ (0), శుభ్‌మన్ గిల్ (10) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. దీంతో 9 ఓవర్లలోపే భారత్ 25 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్ (11) కూడా నిరాశపరిచాడు.ఈ దశలో కేఎల్ రాహుల్ (38), అక్షర్ పటేల్ (31) కాసేపు ప్రతిఘటించారు. వీరిద్దరూ ఆచితూచి ఆడుతూ జట్టు స్కోరును గాడిన పెట్టే ప్రయత్నం చేశారు. అయితే కీలక సమయంలో వీరిద్దరూ ఔటయ్యారు. చివర్లో తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (11 బంతుల్లో 19 నాటౌట్) రెండు భారీ సిక్సర్లతో మెరవడంతో, వర్షం కారణంగా 26 ఓవర్లకు కుదించిన ఇన్నింగ్స్‌లో భారత్ 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కునెమాన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

అనంతరం డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 131 పరుగులుగా నిర్దేశించారు. ఈ లక్ష్య ఛేదనలో ఆసీస్‌కు శుభారంభం దక్కకపోయినా, కెప్టెన్ మిచెల్ మార్ష్ (52 బంతుల్లో 46 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి జోష్ ఫిలిప్పే (37) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో ఆసీస్ విజయం ఖాయమైంది. చివరి వరకు క్రీజులో నిలిచిన మార్ష్, రెన్‌షా (21 నాటౌట్)తో కలిసి మరో 29 బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ తీశారు. ఇరు జట్ల మధ్య రెండ్ వన్డే అక్టోబరు 23న అడిలైడ్ లో జరగనుంది.



# నాని- సుజీత్ మూవీ మొత్తం అక్కడే.. రిలీజ్ ఎప్పుడంటే?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, యంగ్ డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్ లో ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. నిజానికి సుజీత్ తన చివరి మూవీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ కన్నా ముందే నాని సినిమాను ప్రకటించారు. ఆ తర్వాత ఏడాది దాటినా ఒక్క అప్డేట్ ఇవ్వలేదు.దీంతో సినిమా రద్దు అయిందని అనేక రూమర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని ఓజీ ప్రమోషన్స్ లో సుజీత్ ఖండించారు. నానితో తాను మూవీ చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఆ సినిమాకు సంబంధించి పలు విషయాలు కూడా పంచుకున్నారు. రీసెంట్ గా దసరా పండుగ సందర్భంగా సినిమాను లాంఛనంగా ప్రారంభించారు.హైదరాబాద్ లో అక్టోబర్ 3వ తేదీన పూజా కార్యక్రమాలు జరగ్గా.. వేడుకకు సీనియర్ హీరో వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. మూవీ టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని అప్పుడు మేకర్స్ తెలిపారు. మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నామని చెప్పారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో సినిమాకు సంబంధించిన కీలక అప్డేట్ వైరల్ గా మారింది. సినిమా కోసం 70 రోజుల షూటింగ్ షెడ్యూళ్లను మేకర్స్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. మూవీకి సంబంధించిన మేజర్ పోర్షన్ ఫారిన్ లోనే జరగనుందని సమాచారం. ఇప్పటికే పలు దేశాల్లో లొకేషన్స్ కూడా సెట్ చేసుకున్నట్లు వినికిడి.వచ్చే ఏడాది దసరా కానుకగా సినిమాను రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే షూటింగ్ కాస్త లేట్ అయితే.. 2026 డిసెంబర్ లో విడుదల అవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ సినిమా.. సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగం కాదని సమాచారం. ఇంతకు ముందు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశారు సుజీత్.తన డెబ్యూ మూవీ రన్ రాజా రన్ లో నాని మూవీ ఉంటుందని చెప్పారు. డార్క్ కామెడీకి కాస్త యాక్షన్ జోడించి చేస్తున్నట్లు మరో ఇంటర్వ్యూలో తెలిపారు. కొత్త మోడల్ కథ అని పేర్కొన్నారు. అయితే నాని- సుజీత్ మూవీకి బ్లడీ రోమియో అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు సినీ వర్గాల్లో కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినా.. అదే ఫిక్స్ అని టాక్.

భాగ్యశ్రీ బోర్స్ ఫ్యాషన్ ఎల్లప్పుడూ ట్రెండ్‌సెట్‌గా ఉంటుంది



శ్రీలీల ఫ్యాషన్ అనేది స్టైల్‌కి కొత్త నిర్వచనం

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com